

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 371 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 20 మార్చి 2025 | వెల : 4/-

## తెలంగాణ బడ్జెట్
# రూ.3.4లక్షల కోట్లు

**రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు.**

**మూలధన వ్యయం రూ.36,504 కోట్లు.**

- తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి భట్టి
- గత పదేళ్లలో విధ్వంస పాలన సాగింది
- బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించారు
- ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది
- సొంత మీడియాలో అబద్ధపు వార్తలతో ప్రజలను మోసం చేస్తున్నారు
- విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చాం



హైదరాబాద్

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ శాసనసభలో ప్రవేశపె ట్టారు. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు భట్టి. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పారద ర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సారానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంతో సఫలీకృతమయ్యామన్నారు. - మిగతా3లో



## భూమి మిమ్మల్ని మిస్ అయ్యింది

- ఇది సహనం, ధైర్యం, అపరిమిత మానవ స్ఫూర్తికి పరీక్ష
- వారి అచంచలమైన సంకల్పం లక్షలాది మందికి స్ఫూర్తినిస్తుంది
- అంతరిక్ష పరిశోధన అంటే మానవ సామర్థ్య సరిహద్దులను అధిగమించడం
- సునీతా విలియమ్స్ ఒక ట్రైల్‌బ్లేజర్(ఆదిపుర్ర)..
- తన కెరీర్ మొత్తంలో ఈ స్ఫూర్తిని ప్రదర్శించిన ఐకాన్.

## ప్రపంచ మీడియా హైదరాబాద్‌కు
# రావడం ఇష్టం లేదా?

- అందాల పోటీ లకు ప్రభుత్వం నామినల్‌గా ఖర్చు పెడుతుంది
- ఈ కార్ రేసింగ్ వేరు...అందాల పోటీలు వేరు
- ప్రభుత్వం డబ్బులు ఎలా ఉపయోగించామనేదే ఇంపార్టెంట్
- ప్రభుత్వం తరపున ఉత్తమమైన సహకారం అందిస్తామని హామీ



హైదరాబాద్

తెలంగాణలో అందాల పోటీలు నిర్వహిస్తే తప్పేంటని ప్రశ్నించారు మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ వంటి నగరంలో అందాలు పోటీలు నిర్వహించాలని భావిస్తుంటే, దానికి కేటీఆర్ కు వచ్చిన ఇబ్బందేంటన్నారు. అందాల పోటీలు నిర్వహించే సత్తా తెలంగాణకు లేదని కేటీఆర్ భావిస్తున్నాడా? అని ప్రశ్నించారు. 'ప్రపంచ మీడియా హైదరాబాద్ కు రావడం కేటీఆర్ కు ఇష్టం లేదా?, అందాల పోటీ లకు ప్రభుత్వం నామినల్‌గా ఖర్చు పెడుతుంది. : ఈ కార్ రేసింగ్ వేరు...అందాల పోటీలు వేరు. ప్రభుత్వం డబ్బులు ఎలా ఉపయోగించామనేదే ఇంపార్టెంట్. అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్స్ తెలంగాణ - మిగతా3లో



## భీమ్-యూపీఐ లావాదేవీలకు ప్రోత్సాహకాలు

- యూపీఐ లావాదేవీలపై కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం!
- భారత్‌లో యూపీఐ లావాదేవీలు 210 లక్షల కోట్లకు చేరాయి.
- ప్రతి రెండు వేల రూపాయల లోపు లావాదేవీలకు 0.15శాతం ఇన్సెంటివ్ అందించనుంది
- దీంతో పాటు చిరు వ్యాపారుల్ని ప్రోత్సహించేందుకు రూ.1500 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ నిర్ణయం

## రాహుల్‌గాంధీ ఆదేశాలతోనే
# ఎస్సీ వర్గీకరణ

- వర్గీకరణ.. మాదిగల న్యాయమైన హక్కు
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో వర్గీకరణ కోసం అధ్యయనం చేశాం
- ఎస్సీ వర్గీకరణ చేసినందుకు కాంగ్రెస్, రాహుల్ గాంధీలను మాదిగలు అభినందించాలి
- భవిష్యత్‌లో న్యాయపరమైన చిక్కులు రాకుండా.. వన్‌మెన్ కమిషన్ వేశాం
- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశాలతోనే తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గీక రణ.. మాదిగల న్యాయమైన హక్కు అని తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కు మార్ రెడ్డి నేతృత్వంలో వర్గీకరణ కోసం అధ్యయనం చేశామని అన్నారు. ఇవాళ(బుధవారం) ఎస్సీ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేసినందుకు కాంగ్రెస్, రాహుల్ గాంధీలను మాదిగలు అభినందించాలని చెప్పారు. భవిష్యత్‌లో న్యాయపరమైన చిక్కులు రాకుండా.. వన్‌మెన్ కమిషన్ వేశామని గుర్తుచేశారు. 199 పేజీలతో ఓ నివేదికను కమిషన్ ఇచ్చిందని అన్నారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించారని తెలిపారు. వర్గీకరణ..ఎవరికీ వ్యతిరేకం కాదు.. మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జెడ్పీటీసీ నుంచి సీఎం వరకు.. - మిగతా3లో



## ఎవరికి నచ్చినా నచ్చకపోయినా టారిఫ్‌ల విధింపు వాస్తవమే

- శక్తిమంతమైన దేశంగా మారే క్రమంలో వాణిజ్య సంబంధాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి
- నిజానికి గత దశాబ్దాన్ని గమనించినట్లయితే.. గొప్ప ఆయుధీకరణను చూశాం
- ఆర్థిక ప్రవాహం, ఇంధన సరఫరా, సాంకేతికత బదిలీ పెరగడం చూశాం
- ఇదే ప్రపంచంలో జరుగుతున్న వాస్తవం.
- దశాబ్దం క్రితంతో పోలిస్తే నేడు అంతర్జాతీయ సంబంధాల్లో నియంతృత్వ ధోరణి తగ్గిందనే భావిస్తున్నాం
- కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు



## ఆ డేటా రాష్ట్రాల పరిధిలో ఉంటుంది

- పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదనలు ఏమీ లేవు
- ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మాత్రమే సూచిస్తుంది
- పదవీ విరమణ వయసును పెంచనున్నారని వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదు
- ఉద్యోగుల పదవీ విరమణ వయసు మార్పుపై లోక్‌సభలో కీలక ప్రకటన చేసిన కేంద్రమంత్రి..!

# ఊసరవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి

- నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది
- పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది.
- ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉంది
- నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది.

హైదరాబాద్

తొండ ముదిరితే ఊసరవెల్లి అయితదని పెద్దలు చెబుతుంటారు.. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈ బడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌ల ా ఉంది. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది. మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ - మిగతా3లో



# భూమి మిమ్మల్ని మిస్ అయ్యింది



**న్యూఢిల్లీ:** తొమ్మిది నెలలు అంతరిక్షంలో గడిపిన నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్ బుచ్ విల్మోర్ బుధవారం తెల్లవారుజామున భూమికి తిరిగి వచ్చారు. అంతరిక్ష నౌకలో లోపం కారణంగా, వారు తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలోనే ఉండాల్సి వచ్చింది. ఇప్పుడు అక్కడి నుంచి తిరిగివచ్చిన వీరికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లకు స్వాగతం పలుకుతూ 'భూమి ఇన్నాళ్లూ మిమ్మల్ని మిస్ అయ్యింది' అని పేర్కొన్నారు.

ప్రధాని మోదీ తాను సునీతా విలియమ్స్‌తో పాటు ఉన్న ఫొటోను షేర్ చేస్తూ ఇలా రాశారు 'స్వాగతం, #Crew9! భూమి మిమ్మల్ని మిస్ అయింది. ఇది సహనం, ధైర్యం, అపరిమిత మానవ స్ఫూర్తికి పరీక్ష. సునీతా విలియమ్స్, #Crew9 వ్యోమగాములు పట్టుదల అంటే ఏమిటో మనకు మరోసారి చూపించారు. వారి అచంచలమైన సంకల్పం లక్షలాది మందికి స్ఫూర్తినిస్తుంది. అంతరిక్ష పరిశోధన అంటే మానవ సామర్థ్య సరిహద్దులను అధిగమించడం. కలలు కనే ధైర్యం.. ఆ కలలను నిజం చేసే ధైర్యం కలిగి ఉండటం. సునీతా విలియమ్స్ ఒక ట్రైల్‌బ్లేజర్(ఆవిష్కర్త).. తన కెరీర్ మొత్తంలో ఈ స్ఫూర్తిని ప్రదర్శించిన ఐకాన్. ఆమె సురక్షితంగా తిరిగి రావడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారందరినీ చూసి చాలా గర్వపడుతున్నాను. ఖచ్చితత్వం, అభిరుచిని కలగలిస్తే.. సాంకేతికత పట్టుదలను కలబోస్తే ఏమి జరుగుతుందో ఆమె నిరూపించారు' అని ?ప్రధాని మోదీ పేర్కొన్నారు.

సునీతా విలియమ్స్ భారత సంతతికి చెందిన వ్యోమగామి. ఆమెకు ఇది మూడవ అంతరిక్ష ప్రయాణం. సునీత ఇప్పటివరకు మొత్తం 608 రోజులు అంతరిక్షంలో గడిపారు. సునీత 1965, సెప్టెంబర్ 19న ఒహియోలోని యూక్లిడ్‌లో జన్మించారు. అతని తండ్రి దీపక్ పాండ్య గుజరాత్‌లోని మెహ్సానా జిల్లాలోని ఝులసన్‌కు చెందినవారు. అత్యధికంగా అంతరిక్షంలో నడిచిన మహిళగా విలియమ్స్ రికార్డు సృష్టించారు. సునీతా విలియమ్స్ 2007,2013లలో భారతదేశాన్ని సందర్శించారు. 2008లో సునీతకు పద్మభూషణ్ అవార్డు లభించింది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ సునీతా విలియమ్స్ కు ఒక లేఖ రాస్తూ, ఆమెను భారత పుత్రిక అని అభివర్ణించారు. ప్రధాని మోదీ సునీతను ఈ లేఖలో భారత్‌కు రావాలంటూ ఆహ్వానించారు.

# ఎవరికి నచ్చినా నచ్చకపోయినా టారిఫ్‌ల విధింపు వాస్తవమే



విదేశాలపై టారిఫ్‌లు, ఆంక్షల విధింపునకు సంబంధించి కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా ఆ నిర్ణయాలు నిజమేనని చెప్పారు. శక్తిమంతమైన దేశంగా మారే క్రమంలో వాణిజ్య సంబంధాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న రైసీనా డైలాగ్ -2025లో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ దేశాలపై సుంకాలు విధిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వాణిజ్య పరిమితులు, టారిఫ్‌లు, ఆంక్షలు వంటి వాటికి భారత విదేశాంగ విధానంలో చోటుందా..? అని కేంద్ర మంత్రికి ప్రశ్న ఎదురైంది. దానికి బదులిస్తూ.. 'మీరు నమ్మినా నమ్మకపోయినా.. సుంకాలు, ఆంక్షలు అనేవి వాస్తవ అంశాలు. దేశాలు వాటిని అమలుచేస్తున్నాయి. నిజానికి గత దశాబ్దాన్ని గమనించినట్లయితే.. గొప్ప ఆయుధీకరణను చూశాం. ఆర్థిక ప్రవాహం, ఇంధన సరఫరా, సాంకేతికత బదిలీ పెరగడం చూశాం. ఇదే ప్రపంచంలో జరుగుతున్న వాస్తవం. ఓ దేశం సమగ్ర జాతీయశక్తిగా ఎదిగే పోరాటానికి వ్యాపార, వాణిజ్య సంబంధాలు ముఖ్యమైన సహకారాన్ని అందిస్తాయి. అందుకే వాణిజ్య, వ్యాపార సంబంధాల కోసం దేశాలు పోటీపడుతున్నాయి.' అన్నారు.

ఈ సందర్భంగా అంతర్జాతీయ సంబంధాలను జైశంకర్ ప్రస్తావించారు. దశాబ్దం క్రితంతో పోలిస్తే నేడు అంతర్జాతీయ సంబంధాల్లో నియంతృత్వ ధోరణి తగ్గిందనే భావిస్తున్నానని అన్నారు. నేడు చాలా వరకు విభజన రేఖలు చెరిగిపోయాయని కేంద్రమంత్రి అభిప్రాయపడ్డారు. భారత్‌పై అమెరికా సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చిన నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత్ అత్యధిక స్థాయిలో సుంకాలు విధిస్తోందని ట్రంప్ పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఆయన యూఎస్ కాంగ్రెస్‌లో మాట్లాడుతూ.. ఏప్రిల్ 2 నుంచి భారత్ సహా పలు దేశాలపై పరస్పర సుంకాలు అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. దీనిపై వెనక్కి తగ్గే అవకాశమే లేదని చెప్పారు.

# ఒసామాబిన్ లాడెన్ ప్రస్తావన చేసిన ఏక్‌నాథ్ షిండే



**ముంబై:** మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ సమాధి తొలిగించాల్సిందేనంటూ జరుగుతున్న వివాదం ముదురుతోంది. ఈ అంశంపై మహారాష్ట్ర శాసనండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య బుధవారంనాడు గందరగోళం చెలరేగింది. దీనిపై మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథా షిండే మండలిలో మాట్లాడారు. ఔరంగబేజ్‌ను కొందరు కొనియాడుతుండటంపై విసుర్లు విసిరారు. ఔరంగజేబును ఒసామాబిన్ లాడెన్‌తో పోల్చారు. తమ గడ్డపై ఒసామాబిన్ లాడెన్‌ను పూడ్చిపెట్టేందుకు అమెరికా నిరాకరించిందని, అతని మృతదేహాన్ని సముద్రంలో గుర్తుతెలియని ప్రాంతంలో డిస్పోజ్ చేసిందని చెప్పారు. తద్వారా లాడెన్‌ను ఎవరూ కీర్తించకుండా అడ్డుకట్ట వేసిందని అన్నారు. ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఓ వైపు రైట్ వింగ్ సంస్థలు డిమాండ్ చేస్తుంటే ఆయనను కీర్తించడం ఏమిటని షిండే నిలదీశారు. "ఔరంగబేబు ఎవరు? మన రాష్ట్రంలో ఆయనన కీర్తించడానికి మనం ఎందుకు అనుమతించాలి? రాష్ట్ర చరిత్రలో ఆయన ఒక మాయని మచ్చ" అని ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మరాఠా రాజు ఛత్రపతి శంజీరాజేను ఇస్లాంలోకి మారాలని ఔరంగబేబు ఛాన్స్ ఇచ్చినా అందుకు శంభాజీ ఒప్పుకోలేదని, దీంతో ఆయనను చిత్రహింసపెట్టి మరీ చంపారని గుర్తుచేశారు. అమెరికా సైతం ఒసామా బిన్ లాడెన్‌ను ఎవరూ కీర్తించడానికి తావీయకుండా, సొంత గడ్డపై కాకుండా సముద్రం మధ్యలో అతని మృతదేహాన్ని పూడ్చేసిందని అన్నారు దేవేంద్ర ఫడ్నవిస్ పాలనను ఔరంగజేబు పాలనతో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కల్ పోల్చడాన్ని కూడా షిండే తిప్పికొట్టారు. ఔరంగజేబు, ఫడ్నవిస్ ఒకటేనా అని నిలదీశారు. ఔరంగబేజు శత్రువుల పట్ల వ్యవహరించిన రీతిలో ఫడ్నవిస్ ఎప్పుడూ ఇతరుల పట్ల వ్యవహరించలేదని అన్నారు. ముఖ్యమంత్రి మీపట్ల అనుచితంగా ప్రవర్తించారా అని శివసేన (యూబీటీ) ఎమ్మెల్యే అనిల్ పరబ్ వైపు తిరిగి ప్రశ్నించారు.

**నాగపూర్‌లో హింస**

ఔరంగబేజ్ సమాధిని తొలిగించాలనే వీహెచ్‌పీ డిమాండ్ల మధ్య ఒక మతగ్రంథం తగులబెట్టారనే వదంతులు వ్యాప్తి చెందడంతో గత సోమవారం సాయంత్రం నాగపూర్ మహల్ ఏరియాలో హింసాకాండ చెలరేగింది. దుండగులు పలు వాహనాలు, ఆస్తులకు నిప్పుపెట్టారు. ఈ ఘటనలో 50 మందికి పైగా అనుమానితులను పోలీసులు అరెస్టు చేశారు. నాగపూర్ హింసాకాండ ముందస్తు కుట్ర జరిగిందా అనే దానిపై విచారణ జరుపుతున్నామని, ఈ ఘటనలో 34 మంది పోలీసులు కూడా గాయపడ్డారని ఏక్‌నాథ్ షిండే తెలిపారు.

# పోలీసులే దొంగను నిద్రలేపారు

**కర్ణాటక:** అర్ధరాత్రి వేళ ఇంటి చోరీకి వచ్చిన దొంగ ఆరవేసిన టవల్, పంచను చోరీ చేసి పక్కింటి మీద నిద్రించగా, మంగళవారం ఉదయం పోలీసులు అతనిని నిద్రలేపి ఠాణాకు తీసుకెళ్లారు. నవ్వు పుట్టించే ఈ తమాషా సంఘటన శివమొగ్గ నగరంలో జరిగింది. వివరాలు.. నగర శివార్లలోని సోమినకొప్ప టీచర్స్ కాలనీలో కుమార్ అనే వ్యక్తి ఇంటి పై అంతస్తులోకి ఓ యువ దొంగ చొరబడ్డాడు. అక్కడ ఉన్న బీరువాను తెరిచి చూడగా అందులో ఏమీ దొరకలేదు. టవల్, పంచ తదితర దుస్తులను తీసుకుని పక్కింటి మిద్దెపెన వాటిని పరచుకుని నిద్రించాడు. తెల్లవారగానే కుమార్ ఇంటి పైభాగంలో ఆరవేసిన దుస్తుల కోసం రాగా, గది తలుపులు, బీరువా తలుపులు తెరిచి ఉండటం గమనించి ఆశ్చర్యపోయాడు. పోలీసులకు సమాచారమిచ్చాడు, వెంటనే పోలీసులు వచ్చి చూడగా పక్కింటిపై నిద్రిస్తున్న దొంగ కనిపించాడు. వినోబానగర ఎస్ఐ సునీల్, సిబ్బంది ఆ దొంగను నిద్ర లేపి పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నారు.



## భీమ్-యూపీఐ లావాదేవీలకు ప్రోత్సాహకాలు




ఢిల్లీ: కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. భారత్‌లో యూపీఐ లావాదేవీలు 210 లక్షల కోట్లకు చేరాయి. ఇందులో భాగంగా భీమ్-యూపీఐ లావాదేవీలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు ప్రకటించింది. ప్రతి రెండు వేల రూపాయల లోపు లావాదేవీలకు 0.15శాతం ఇన్సెంటివ్ అందించనుంది. దీంతో పాటు చిరు వ్యాపారుల్ని ప్రోత్సహించేందుకు రూ.1500 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర కేబినెట్ నిర్ణయాలను కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయి. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేవు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు పెరుగుతున్నాయి. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోంది. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు ఛార్జీలు విధించడంలేదు'అని తెలిపారు. దీంతో పాటు పలు కీలక నిర్ణయ తీసుకుంది. వాటిల్లో

అసోంలో బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా యూరియా ఫ్యాక్టరీకి ఆమోదం
రూ.10,601 కోట్లతో అమ్మోనియా కాంప్లెక్స్ ఏర్పాటు
రూ.2,790 కోట్లతో దేశంలో పాడిపరిశ్రమ అభివృద్ధికి పచ్చజెండా
గోకుల్ మిషన్‌కు రూ.3,400 కోట్లు కేటాయింపు
రూ.4,500 కోట్లతో మహారాష్ట్రలో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు ఆమోదం

## ఆ డేటా రాష్ట్రాల పరిధిలో ఉంటుంది



ఉద్యోగుల పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదనలు ఏమీ లేవని కేంద్ర మంత్రి జిత్రేందర్ సింగ్ బుధవారం వెల్లడించారు. లోక్‌సభలో ఓ ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఉద్యోగుల పదవీ విరమణతో ఉత్పన్నమయ్యే ఖాళీలను భర్తీ చేసే విధానం ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసులో మార్పులు చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు.. సంస్థలు పదవీ విరమణ వయసులో మార్పులు చేయాలని కోరారా? అని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. జాతీయ మండలి (జాయింట్ కన్సల్టేటివ్ మెకానిజం) సిబ్బంది వైపు నుంచి ఎలాంటి అధికారిక ప్రతిపాదన రాలేదన్నారు. కేంద్రం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు వివరాలు, పదవీ విరమణ వయసు తేడాలకు కారణాలను వివరించాలని కోరగా.. ఈ విషయం రాష్ట్రాల పరిధిలో ఉంటుందని.. అలాంటి డేటా ఏదీ కేంద్రం ఉండదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. గత కొద్దిరోజుల కిందట కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచనుందని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఈ వార్తలను కేంద్రం ఖండించింది. పదవీ విరమణ వయసును పెంచనున్నారని వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఖాళీగా ఉన్న పోస్టులను సమయానుకూలంగా భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వంలోని మంత్రిత్వ శాఖలు, ఆయా విభాగాలను ఆదేశిస్తున్నట్లు చెప్పింది.

## నాగపూర్ హింసాకాండ ప్రధాన సూత్రధారి అరెస్టు






**నాగపూర్:** మహారాష్ట్రలోని నాగపూర్‌లో మార్చి 17న రెండు గ్రూపుల మధ్య చెలరేగిన హింసాకాండ ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ హింసాకాండకు ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ఫాహీమ్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. షాహీమ్ ఖన్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో నితిన్ గడ్కరిపై పోటీ చేశారు. ఇంతవరకూ పోలీసులు 50 మందిని అరెస్టు చేయగా, నాగపూర్‌లోని 10 పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుసగా రెండవ రోజైన బుధవారంనాడు కూడా కర్ఫ్యూ కొనసాగిస్తున్నారు. కాగా, నాగపూర్‌లో ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, ఇన్వెస్టిగేషన్ కొనసాగుతోందని డీసీపీ రాహులవ్ మక్నికర్ తెలిపారు. 10 పోలీసు బృందాలు ఇంతవరకూ 50 మంది దుండగులను అరెస్టు చేసినట్టు చెప్పారు. ఈ కేసులో 19 మంది నిందితులను జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు (జేఎంఎఫ్‌సీ) రిమాండ్‌కు పంపింది. నాగపూర్‌లో ఇటీవల జరిగిన హింసాకాండను రాష్ట్ర హెూం మంత్రి యోగేష్ కదమ్ ఖండించారు. ఇది చాలా సీరియస్ అంశమని చెప్పారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, డీసీపీ స్థాయి అధికారులు, పోలీసు సిబ్బందిపై అనుచితంగా ప్రవర్తించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. గత మూడు నాలుగేళ్లుగా మహారాష్ట్రలో ఉంటున్న బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులపై చర్యలను తీవ్రతరం చేశామన్నారు. కాగా, ప్రజలు ప్రశాంతతను పాటించాలని కాంగ్రెస్ ఎంపీ వర్ష గైక్వాడ్ కోరారు. పరిస్థితిని సాధారణ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రయత్నం కృషి చేయాలని, వాళ్ల నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా ప్రభుత్వం కట్టడి చేయాలని కోరారు. నాగపూర్ హింసాకాండలో ప్రమేయం ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని నేషనల్ కాగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ-ఎస్‌సీపీ) నేత రోహిత్ పవార్ సూచించారు.

హింసాకాండ ఇలా చెలరేగింది

మొఘల్ చక్రవర్తి ఔరంగబేబ్ సమాధి తొలగించాలనే డిమాండ్ నేపథ్యంలో ఒక మతానికి చెందిన పవిత్ర గ్రంథాన్ని తగులబెట్టారనే వదంతులు చెలరేగడంతో నాగపూర్‌లో పలు చోట్ల హింసాకాండ చెలరేగింది. హసన్‌పురి ఏరియాలో ఆందోళనకారులు రెచ్చిపోయారు. పలు వాహనాలను, ఆస్తులకు నిప్పుపెట్టారు. ర్యాపిడ్ కంట్రోల్ ఫోర్స్ రంగంలోకి దిగి పలువురిని అదుపులోనికి తీసుకుంది. ర్యాపిడ్ కంట్రోల్ ఫోర్స్‌లోని మహిళా పోలీసు అధికారిపై అల్లరిమూక అసభ్యంగా ప్రవర్తించినట్టు ఎఫ్ఐఆర్ సైతం నమోదైంది. ఈనెల17వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు మొదలైన హింసాకాండ రాత్రి 11.30 వరకూ కొనసాగింది.

# ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ కు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం.!



**రాజేంద్రనగర్,మార్చి** ఐఏఎస్ ఆఫీసర్ స్మితా సభర్వాల్ కు నోటీసులు జారీ చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ రంగం సిద్ధం చేస్తోంది.స్మితా సభర్వాల్ ఇన్నోవా వాహనం అద్దె కింద తీసుకున్న నిధులు తిరిగి యూనివర్సిటీకి చెల్లించాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొనుంది.ఒకటి రెండు రోజుల్లో ఆమెకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది.గతంలో సీఎంఓలో అదనపు కార్యదర్శి హోదాలో ఉన్న స్మితా సభర్వాల్ లేఖ మేరకు 2016 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు..నెలకు రూ.63 వేల చొప్పున అద్దె రూపంలో యూనివర్సిటీ నుంచి తీసుకున్నారు.నిబంధనలకు విరుద్ధంగా వాహనం అద్దె పేరిట 90 నెలలకు రూ.61 లక్షలు తీసుకోవడాన్ని ఆడిట్ శాఖ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది.స్మితా సభర్వాల్ అద్దెకు తీసుకున్న టీఎస్ 08 ఈసీ 6345 వాహనం నాన్ టాక్స్ కాదు,ఎల్లో ప్లేట్ వాహనం కాదు.ప్రైవేటు వ్యక్తిగత వాహనం పవన్కుమార్ పేరిట ఉన్నట్లు ఆడిట్ విచారణలో వెల్లడైంది.సీఎంవో స్మితా సభర్వాల్ కార్యాలయం నుంచి ప్రతి నెలా వాహనం అద్దె రశీదులు రావడంతో యూనివర్సిటీ యాజమాన్యం డబ్బులు చెల్లించినట్లు తేల్చింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ పనితీరుపై ఇటీవల ఏజీ జరిపిన విచారణలో కొన్ని తీవ్రమైన అవకతవకలు ఉన్నట్లు వెల్లడయ్యాయి.అందులో ఈ అంశం కూడా ఉంది.అయితే ఆడిటింగ్ అధికారులు చెబుతున్న విషయం నిజమేనని వర్సిటీ అధికారులు కూడా ధృవీకరించినట్టు సమాచారం.కాగా ఈ వ్యవహారంపై స్మితా సభర్వాల్ ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

# ఊసరవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి..

-మొదటిపేజీ తరువాయి

బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటుక పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితదని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.

### చంద్రబాబు మీద ప్రేమతో కిందకు నీళ్లు వదిలారు

తెలంగాణ బడ్జెట్ వేళ.. బీఆర్ఎస్ పార్టీ అనూహ్య నిరసనకు దిగింది. ఎండిన వరికంకులతో ఆ పార్టీ సభ్యులు బుధవారం అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ సర్కార్‌ను ఉద్దేశించి తీవ్రవ్యాఖ్యలు చేశారు. ఇది కాలం తెచ్చి కరువు కాదు. రేవంత్ తెచ్చిన కరువు. ముందుచూపు లేని దున్నపోతు ప్రభుత్వం ఇది. ప్రాజెక్టులలో నీరు ఉన్నా వదలడం లేదు. చంద్రబాబు మీద ప్రేమతో కిందకు నీరు వదిలారు. కేసీఆర్‌పై కోపంతో మేడిగడ్డను రిపేర్ చేయకుండా ఇసుక దోచేస్తున్నారు. 400 మందికిపైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండబెట్టారు. కరువుతో ఓవైపు రైతులు అల్లలాడుతుంటే.. అందాల పోటీలు కావాల్సి వచ్చిందా? అని కేటీఆర్ అన్నారు. అని కేటీఆర్ మండిపడ్డారు.

### ఆరు గ్యారెంటీలు గోవిందా.. గోవిందా..

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. ఇవాళ శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ఆరు గ్యారెంటీల ఊసే లేదని కేటీఆర్ విరుచుకుపడ్డారు. శాసనసభ వాయిదా పడిన అనంతరం



అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ రోజు రాష్ట్రంలోని పేదలు, రైతులు, ఆడబిడ్డలు అందరూ కూడా ఆశగా ఎదురు చూశారు. కానీ ఒక్క మాటలో చెప్పాలంటే భట్టి విక్రమార్క సుదీర్ఘ ఉపన్యాసం విన్న తర్వాత మాకు అర్థమైందంటే ఆరు గ్యారెంటీలు గోవిందా గోవిందా అని అర్థమైంది. ఆరు గ్యారెంటీలకు తిలోదకాలు వేశారు, పాతరేశారని స్పష్టంగా అర్థమైంది. ఇది కాంగ్రెస్‌కు రెండో బడ్జెట్. ఈ బడ్జెట్‌ను చూసిన తర్వాత మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ. 2500 నూరు రోజుల్లో ఇస్తామని ఓట్లు వేయించుకుని గెలిచి.. ఇప్పుడు మమ్మల్ని మోసం చేస్తున్నారని మహిళలు మండిపడుతున్నారు. మహిళలు నిరాశలో ఉన్నారు. 4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి పెద్ద మనషులు మోసం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లో 420 హామీలు గురించి కూడా ప్రస్తావించలేదు. ఆరు గ్యారెంటీలు, నూరు రోజులు అని సొల్లు పురాణం చెప్పి అఫిడవిట్లు రాసి.. ఇవి భగవద్గీతతో సమానం అని అబద్దాలతో ఓట్లు వేయించుకుని వాటికి ఇవాళ పాతరేశారు. ఒక్క హామీ కూడా అమలు కాలేదు. తులం బంగారం దిక్కు లేదు.. మహాలక్ష్మికి దిక్కు లేదు. పెన్షన్లకు పాతరేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో నేతన్నలకు పెద్దపీట వేస్తూ రూ. 1200 కోట్ల బడ్జెట్ పెడితే.. ఇవాళ రూ. 370 కోట్లకే పరిమితమైపోయింది. ఆటో డ్రైవర్లు 100 మందికి పైగా ఆత్మహత్య చేసుకున్నారు. వారికి చెప్పిన ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు గురించి అతిగతి లేదు. వారి గురించి ఒక్క మాట లేదు. స్విగ్గీ, జొమాటో, ఇతర యాప్స్ ద్వారా ఫుడ్ డెలివరీ చేసే బాయ్స్‌కు గిగ్ వర్కర్స్ బోర్డు పెడుతామని చెప్పి మోసం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేసి 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారు. వారికి ఇంకా ఎక్కువ మేలు, న్యాయం చేస్తామన్నారు. వారి గురించి ఒక్క మాట కూడా బడ్జెట్‌లో చెప్పలేదు. పీఆర్సీ, డీఏల గురించి ప్రస్తావించలేదు. ఆడబిడ్డలకు తీరని తీవ్రమైన అన్యాయం జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. వర్గాల సోదరులకు ద్రోహం చేశారు. యాదవ సోదరులకు గొర్రెలు ఇస్తామని నమ్మబలికి వారి ప్రస్తావనే లేదు. ఆ పథకం ఊసే లేదు. అంబేద్కర్ అభయహస్తం కింద 12 లక్షలు ఇస్తామన్నారు.. కానీ దళితులకు వెన్నుపోటు పొడిచారు. కనీసం మాట కూడా ప్రస్తావించలేదు. దళిత, గిరిజన సోదరులను మోసం చేశారు. అధికారంలోకి రాగానే తొలి ఏడాది 2 లక్షల ఉద్యోగాలని రాహుల్ నరికిండు. ఇవాళ నిరుద్యోగుల గురించి ప్రస్తావన లేదు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి రాష్ట్రంలోని నిరుద్యోగులు నవ్వుతున్నారు. కేసీఆర్ ఉద్యోగాలు ఇస్తే.. కాగితాలు ఇచ్చిన సన్నాసులు మీరు. 2 లక్షల ఉద్యోగాల గురించి డిమాండ్ చేస్తున్నా.. దరమ్ముంటే రా రాహుల్ గాంధీ.. అశోక్ నగర్‌కు రా.. చర్చ పెట్టి ఉద్యోగాల భర్తీ ఏమైందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. నిరుద్యోగ భృతి, యువ వికాసం అన్నారు. వీటి గురించి ఒక్క మాట లేదు. విద్యాభరోసా కార్డు గురించి ప్రస్తావన లేదు. ఉన్న గురుకులాలను నిర్వహించలేని అసమర్థులు వీరు.. 80 మందికి పైచిలుకు పిల్లలు చనిపోతే నివారించలేని వారు.. కొత్త స్కూల్స్ కడుతామని బిల్డప్స్ ఇస్తున్నారు.. సిగ్గు పడాలని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.

# రేవంత్ అసమర్థ పాలనకు నిదర్శనం ఈ బడ్జెట్

**తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన బడ్జెట్**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని :** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గారంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. బడ్జెట్ లో రూ. 6 వేల కోట్లు కేటాయించి వాటిని విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలకు పప్పు, బెల్లంలా పంచిపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రూ. 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్సరంలోనే రూ. 70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించి ఇప్పుడు రూ. 3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని, గత సంవత్సరంతో పోల్చితే ఇప్పుడు ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. కొత్తగా రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కూడా తన ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బేల మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి ఆరు గారంటీలను అమలు చేయడం మానుకుని రూ. 6 వేల కోట్లు కార్యకర్తలకు పంచడానికి బడ్జెట్ కేటాయించడం ఎంతవరకు సమంజస మన్నారు. తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతి నెలా ఇస్తా అన్న రూ. 2500 కు బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్దాల పునాదుల మీద చేస్తున్న పరి పాలనకు ఫుల్‌స్టాప్ పెట్టి వాస్తవంలోకి రావాలని కోరారు. అప్పు చేసి పప్పు కూడు రాష్ట్రనికి ముప్పని రేవంత్ రెడ్డి చెప్తే ఇక అతను అబద్దాలను మానేసి, అప్పులకు తావులేకుండా అసలు సిసలు బడ్జెట్ ప్రవేశ పెడతాడని ఆశించిన ప్రజలకు నిరాశయే ఎదురైం దా న్నారు. అంకెల గారడీతో ఆరు గారంటీలకు ఎగనామం పెట్టి, రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, ఆటో డ్రైవర్లను, గిగ్ వర్కర్లను, మహిళలను, ఉద్యోగులను సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ అని ఆయన విమర్శించారు.



## రాహుల్‌గాంధీ ఆదేశాలతోనే ఎస్సీ వర్గీకరణ

-మొదటిపేజీ తరువాయి

మాదిగలు అభిమానించారు.. ఆదరించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గతంలో వర్గీకరణపై తాను అసెంబ్లీలో ప్రశ్నిస్తే.. తనను సభ నుంచి బయటకు పంపించారని గుర్తుచేశారు. వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలంగా తమ ప్రభుత్వం వాదన వినిపించడంతోనే సాధ్యమైందని ఉద్ఘాటించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తనకు మంచి మిత్రుడని..ఆయన అంటే తనకు ఎంతో అభిమానమని తెలిపారు. మంద కృష్ణకు తనపై కంటే కూడా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలపై అభిమానం పెంచుకున్నారని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ వర్గీకరణ జరగలేదు.. మందకృష్ణ ఈ విషయం గుర్తించుకోవాలని అన్నారు. వర్గీకరణ తేల్చేవరకు కొత్త నోటిఫికేషన్ ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మాదిగ బిడ్డను ఓయూకు, బాసర ఐఐటీకి వీసీలుగా తాము నియమించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఏది ఏమైనా సరే అనే తమ ప్రభుత్వం వర్గీకరణ చేసిందని చెప్పారు. అవకాశం వచ్చిన దానిని మీరు ఉపయోగించుకోండి. పది మందికి సహాయం చేసేలా పనిచేయాలని సూచించారు. అప్పుడే మరో పదిమందికి అవకాశాలు వస్తాయన్నారు. తాను సీఎంగా ఉన్నంత వరకు మీవాడే ఉన్నారనుకోవాలని చెప్పారు. తాను కేవలం పేరు మాత్రమే కోరుకుంటానని తెలిపారు. ఈ ప్రభుత్వం మీదే.. మీ సంక్షేమం, అభివృద్ధికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించండి.. ప్రభుత్వం అండగా ఉంటుందని మాటిచ్చారు. రాహుల్‌గాంధీ కోసం ఒక భారీ బహిరంగ సభ పెట్టాలని కోరారు. విజయోత్సవ సభ పెట్టండి..అభినందనలు చెప్పాలని అన్నారు. గాంధీ కుటుంబం మీ నుంచి కోరుకునేది అభినందనలు మాత్రమేనని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ప్రపంచ మీడియా హైదరాబాద్‌కు రావడం ఇష్టం లేదా?

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వంతో కీలక ఒప్పందం. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డొనాల్డ్స్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. 2,000 మంది ఉద్యోగులతో మెక్ డొనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును ప్రారంభించనుంది.

ప్రభుత్వం తరఫున ఉత్తమమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు సీఎం రేవంత్. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీని స్కిల్ జోన్ గా ఉపయోగించుకొని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్? లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్‌డొనాల్డ్స్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డొనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్జెజెన్స్కి అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డొనాల్డ్స్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటువంటి కార్యక్రమాలను చేపడుతామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్‌డొనాల్డ్స్ అవుట్ లెట్లున్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త అవుట్ లెట్లను విస్తరించే ప్రణాళికలున్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటుతో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి' అని పొన్నం తెలిపారు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిధుల గోల్ మాల్.. ఈడీ కీలక నిర్ణయం



**హైదరాబాద్ :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిధుల గోల్‌మాల్ కేసుల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ అసోసియేషన్ నిధుల గోల్‌మాల్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా హెచ్‌సీఏకి చెందిన రూ. 51 లక్షల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. హెచ్‌సీఏ నిధులతో ప్రైవేట్ ఆస్తులు కొనుగోలు చేసినట్లు తమ దర్యాప్తులో ఈడీ గుర్తించింది. అలాగే అనుమతులు లేకుండా పరికరాలను సైతం కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. అదే విధంగా క్రికెట్ బంతులు, జిమ్ పరికరాలతోపాటు బకెట్, కుర్చీల కొనుగోలులో సైతం నిధుల దుర్వినియోగం అయినట్లు ఈడీ గుర్తించింది. ఇక కాంట్రాక్టుల పేరుతో క్విడ్ ప్రో కో జరిగినట్లు ఈడీ అభియోగం నమోదు చేసింది. ఆ క్రమంలో హెచ్‌సిఏ మాజీ ట్రెజరర్ సురేందర్ అగర్వాల్‌పై ఈడీ అభియోగం నమోదు చేసింది. అందులోభాగంగా క్రికెట్ బాల్స్, బకెట్, చైర్స్, జిమ్ ఎక్విప్‌మెంట్ పేరుతో హెచ్‌సీఏ సబ్ కాంట్రాక్టులు ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

అయితే ఆయా కాంట్రాక్టుల అప్పగించడంతో సురేందర్ అగర్వాల్‌కు క్విడ్ ప్రో కో కింద మూడు కంపెనీలు రూ. 90 లక్షల మేర నగదు చెల్లించినట్లు ఈడీ గుర్తించింది. ఇక సురేంద్ర అగర్వాల్‌తోపాటు అతని కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలలో రూ. 90 లక్షలకు పైగా నగదు ఉన్నట్లు ఈడీ ఉన్నతాధికారులు గుర్తించారు. అంటే హెచ్‌సీఏ మాజీ వైస్ ప్రెసిడెంట్ సురేందర్ అగర్వాల్ భార్య, కుమారుడు, కోడలు అకౌంట్లకు ఈ నగదు బదిలీ చేసినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించారు. అలాగే సురేందర్ అగర్వాల్ భార్యకు చెందిన కేబీ జ్యువెలర్స్ ఖాతాకు ఈ నగదు చెల్లించినట్లు రుజువైంది. దీంతో రూ. 90 లక్షలలో రూ. 51.29 లక్షల ఆస్తులను ఈడీ బుధవారం అటాచ్ చేసినట్లు అయింది.

## ఆహార నాణ్యతపై విరివిగా తనిఖీలు నిర్వహించాలి

**కరీంనగర్ :** జిల్లాలోని ప్రైవేటు ప్రభుత్వ హాస్టళ్లు హోటళ్లు ఆహారం తయారు చేసే కేంద్రాల్లో విరివిగా తనిఖీలు చేసి ఆహార నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఆహార నాణ్యత పై ఫుడ్ సేఫ్టీ జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆహార కల్తీ, నాసిరకమైన ఆహారం తయారు చేయడం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ విషయంలో అనుబంధ శాఖల సమన్వయంతో కొన్ని బృందాలను నియమించు కోవాలని, వాటి ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యంగా హోటళ్లు, ఐస్ పాయింట్లు, పండ్ల మార్కెట్లలో తనిఖీలు చేయాలని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలకి సరఫరా అవుతున్న ఆహార వస్తువులు, వంటకు వినియోగిస్తున్న సరుకులను పరిశీలించాలని సూచించారు. జిల్లాలో చిరు తిండి అమ్మకాలు సాగిస్తున్న చిన్న వ్యాపారుల వివరాలు సేకరించాలని, ఆహారం తయారు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆహార సంబంధిత వ్యాపారం చేస్తున్న వ్యాపారం చేస్తున్నవారు నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహారం అమ్మకాలు సాగించే చోట పరిశుభ్రమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం వినియోగదారులకు అందజేయాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. ప్రభుత్వ ప్రైవేటు ఆధ్వర్యంలో నడుస్తున్న ఆహార తయారీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. హోటల్లు, హాస్టల్లో వంటగది, వాష్ ఏరియా శుభ్రంగా ఉంచాలని సూచించారు. వీధి అమ్మకం దారులకు పూర్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సునీత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుజాత, డిడబ్ల్యూఓ సబిత, డిఎస్ఓ శ్రీనివాస్, డీఏవో భాగ్యలక్ష్మి, డిఇఓ జనార్ధన్ పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సి. వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం

**జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య**



**బెల్లంపల్లి,మార్చి19(సూర్య రేఖ)** బెల్లంపల్లి జిల్లాలో ఎస్.ఎస్.సి. పరీక్షల నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్న ఎస్.ఎస్.సి.పరీక్షల కొరకు జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,4,730 మంది బాలురు,4,468 మంది బాలికలు, గతంలో అనుత్తీర్ణులైన 221 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ పరీక్ష ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.50 గంటల వరకు,ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 11 గంటల వరకు మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 21న ఫస్ట్ లాంగ్వేజ్,ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-1,పార్ట్-2,22న సెకండ్ లాంగ్వేజ్,24న థర్డ్ లాంగ్వేజ్,26న మాథమెటిక్స్,28న సైన్స్ పార్ట్-1 ఫిజికల్ సైన్స్,29న సైన్స్ పార్ట్-2 బయోలాజికల్ సైన్స్, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్,3న ఓ.ఎస్.ఎస్.సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సాన్ట్ అరబిక్), ఎస్.ఎస్.సి.ఒకేషనల్ కోర్స్ (థియరీ),4న ఓ.ఎస్. ఎస్సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సాన్లిట్ అరబిక్) పరీక్షలు ఉంటాయని తెలిపారు.పరీక్షల నిర్వహణలో భాగంగా 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు.పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు,పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు,పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేత,పరీక్ష సమయానికి అనుకూలంగా విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు టి.జి.ఎస్.ఆర్.టి.సి.బస్సు సౌకర్యం,నిరంతర విద్యుత్ సరఫరా,ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది నియామకం,అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం,ప్రశ్నా,జవాబు పత్రాల సురక్షిత రవాణా,పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహణ ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్షా కేంద్రంలోనికి మొబైల్,ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని,విద్యార్థులు హాల్ టిక్కెట్లు వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని,పరీక్షల విషయంలో ఎవరికైనా సందేహాలు ఉంటే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్లు 7032463114,9440688034 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## సింగరేణి కార్మికుల సొంతింటి కల సాకారం

### వేజ్ బోర్డ్ శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య



**మందమర్రి,మార్చి 19(సూర్యరేఖ)** సింగరేణి కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి కళ త్వరలోనే సాకారం కాబోతుందని ఏఐటీయుసి రాష్ట్ర అధ్యక్షులు, వేజ్ బోర్డ్ శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు.ఏరియాలోని కేకే 5 గనిపై బుధవారం గని ఇన్చార్జి కంది శ్రీనివాస్,పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ అధ్యక్షతన నిర్వహించిన ద్వారా సమావేశంలో సీతారామయ్య మాట్లాడుతూ. సింగరేణి సిఎండి బలరాంతో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో పలు సమస్యలపై ఒప్పందం చేసుకోవడం జరిగిందని పెర్క్ పై ఆదాయ పన్ను,సొంత ఇంటి పథకం లాంటి కొన్ని సమస్యలు పరిష్కారం కోసం కమిటీలు వేసేందుకు అవగాహన కుదిరిందని అన్నారు. హైదరాబాదులో కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటు, పదవి విరమణ పొంది హైదరాబాదులో నివసిస్తున్న వారికి సింగరేణి భవన్లో మందులు పంపిణీ చేసేందుకు ఒప్పందం కుదిరిందని అన్నారు.గనులు, డిపార్ట్మెంట్లలో కార్మికులకు లాకర్స్ కబోర్డ్స్ ఆఫీసులలో ఫర్నిచర్ ఏర్పాటు, సెక్యూరిటీ సిబ్బంది,ఎలక్ట్రిషియన్,ఫిట్టర్స్ అన్ని రకాల డిజిగ్నేషన్స్ మార్చుటకు అంగీకరించారని స్పష్టం చేశారు.డిస్మిస్ అయిన కార్మికులకు 5 సంవత్సరాలలో ఏదైనా ఒక సంవత్సరం 100 మస్టర్లు ఉంటే వారికి ఒక అవకాశం కల్పించుటకు లోక్ ఆదాలత్ తీర్పు ప్రకారం ఇచ్చుటకు,డిస్మిస్ అయిన జెఎంఈటి లందరినీ వెంటనే విధుల్లోకి తీసుకుంటారని తెలిపారు.సొంత ఇల్లు ఉన్న వారికి క్వార్టర్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం,మైనింగ్ స్టాఫ్ తో పాటు ట్రేడ్ మేన్స్ కు మెడికల్ అన్ఫిట్ అయిన వారికి సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇచ్చుటకు అంగీకరించారనీ తెలిపారు.సింగరేణి భవిష్యత్తుపై మాట్లాడుతూ సత్తుపల్లి,ఇల్లందు రెండు మైన్స్ లకి సంబంధించిన టెండర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్రంతో మాట్లాడి ఈ టెండర్లను రద్దు చేయవలసిందిగా కోరారు.టెండర్ల రద్దు కోసం సమ్మె చేసైనా సరే హక్కులు సాధించుకుంటామని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లలో పాల్గొని సింగరేణి అవకాశం ఇవ్వాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిసి కోరడం జరిగిందని అన్నారు.దీనిపై కొన్ని ప్రతిపక్ష కార్మిక సంఘాలు చేసే అసత్య ప్రచారాలు నమ్మవద్దని,అధికారంలో ఉన్నా లేకున్నా కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పలువురు కార్మికులు యూనియన్ లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్,ఏరియా నాయకులు బాణయ్య, ఆంటోని దినేష్,దేవసాని సాంబయ్య,వర్క్ మెయిన్ ఇన్స్పెక్టర్స్ విక్రమ్ సింగ్,కుమారస్వామి వరప్రసాద్,ముల్కల వెంకటేశ్వర్లు,పిట్ కార్యదర్శులు శర్మ,యాదవ్, సంజీవ్, కుమార్, కలువల శ్రీనివాస్,ప్రేమ్ లాల్,మేకల సంతు,ఊదరి శ్రీకాంత్,పంగ చంద్రశేఖర్,కన్నం వేణు,భూక్య రాజేందర్,ధారావత్ రాజ్ కుమార్,భగవాన్ రెడ్డి,శ్రీకాంత్,సాంబ శ్రీకాంత్,సాదుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**జగిత్యాల :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదించిన సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి జగిత్యాలలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన,కాంగ్రెస్ నాయకులు కార్యక్రమం నిర్వహించారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, అది శ్రీనివాస్ కు కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శంకర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, నాయకులు గుండా మధు,లైశెట్టి విజయ్, మాజీ కౌన్సిలర్ దుర్గయ్య, మాజీ ఎంపీపీ రమేష్ బాబు,ఊత్తురి గంగాధర్, కొండ్ర జగన్, స్వామిరెడ్డి,ధ్యావార శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ట్రంప్ శాంతి ప్రతిపాదనలు ఏకపక్షమేనా!

ట్రంప్ దృష్టి అంతా రష్యాతో చెడిపోయిన అమెరి కా సంబంధాలను పునరుద్ధరించుకోవడం పైననే ఉన్నట్లు స్పష్టం అవుతుంది. అందుకోసం రష్యాపై విధించిన ఆంక్షలను తొలగించేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు వెల్లడి అవుతుంది. చైనా నుండి ఎదురవుతున్న సవాళ్ళను ఎదుర్కొ నేందుకు రష్యా- చైనాల మధ్య కొంత దూరం సృష్టించాలని ఎత్తుగడగా కనిపిస్తున్నది. మూడున్నర దశాబ్దాలుగా 'ప్రచ్ఛన్న కాలం' నాటి సోవియట్ యూనియన్‌ను శత్రుదేశంగా పరిగణించే అమెరికా విదేశాంగ విధానంలో మార్పు తీసుకు వచ్చేందుకు ట్రంప్ ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ పరిణామాలు సహజంగానే ఉక్రెయిన్‌కు అశనిపాతంగా మారే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్ష పదవిని రెండోసారి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ రెండు నెలల పదవీకాలంలోనే స్వదేశంలో, విదేశాలలో కలకలం సృష్టిస్తున్నారు. ఒకవంక, సంఘర్షణలను ఆపివేసి శాంతిదూతగా పేరు తెచ్చుకునేందుకు మధ్య ఆసియాలో తాను పదవి చేపట్టేలోగా కాల్పుల విరమణ జరగాలని స్పష్టం చేశారు. మరోవంక, ఉక్రెయిన్‌లో సైతం కాల్పుల విరమణకు ప్రతిపాదిస్తూ తాను తలచుకొంటే 24 గంటలలో సాధ్యం అవుతుందంటూ చెప్పుకొచ్చారు. సంఘర్షణలకు ఒకవైపు తాత్కాలిక విరామం లభించేటట్లు ప్రయత్నం చేస్తూ మరోవంక వాణిజ్యపరంగా టారిఫ్ యుద్ధాలకు ఆజ్యం పోస్తున్నారు. టారిఫ్‌లను తగ్గించని పక్షంలో ఎదుటివారెంతగా టారిఫ్‌లు విధిస్తారో తాము కూడా అంతే విధిస్తామంటూ చెబుతున్నారు. స్వదేశంలో సైతం ఉద్యోగులను తొలగించడం, పలు అసాధారణమైన ఉత్తర్వులపై సంతకాలు చేయడం చేస్తున్నారు. రెండు నెలలకే ఇంతగా హడావుడి చేస్తున్నారు, మరో నాలుగేళ్ల వరకు ఎంతగా చెలరేగిపోతారో అంటూ గుసగుసలు బయలుదేరుతున్నాయి. ఆయన చేపట్టిన చర్యలలో చాలావరకు సంచలనాలు కనిపించడమే గాని శాశ్వత పరిష్కారాలు కనిపించడం లేదు. ఆయనకు సైతం అటువంటి ఉద్దేశాలు ఉన్నట్టు లేదు. ఉదాహరణకు మధ్య ఆసియాలో కాల్పుల విరమణతో బందీల మార్పిడి వరకు విజయం సాధిస్తున్నారు. ఇది మొదటి దశ 45 రోజులకు మాత్రమే కావడం గమనార్హం. ఆ తర్వాత ఏమి జరుగుతుందో చూడాల్సి ఉంది. రెండో దశలో గాజా నుండి ఇజ్రాయెల్ సేనలు పూర్తిగా వైదొలగాలి. అటువంటి అవకాశాలు కనిపించడం లేదు. ఇజ్రాయెల్ సైతం తమ బందీలను విడిపించుకోవడం కోసమే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు కనిపిస్తున్నది. మూడవ దశలో మొత్తం గాజాను పునర్నిర్మించి, అక్కడున్న పాలస్తీనా ప్రజలను ఇతర ప్రాంతాలకు తరలించి, ట్రంప్ టవర్లు నిర్మిస్తారని వస్తున్న ప్రతిపాదనలు ఎవ్వరికీ ఆమోదయోగ్యం అయ్యే అవకాశం లేదు.సుస్థిరమైన పాలస్తీనా దేశం ఏర్పాటుకు ఇజ్రాయెల్ అంగీకరిస్తుందని భావించలేం. అదే విధంగా చివరకు ఇజ్రాయెల్ ప్రయోజనాలను కాపాడటం మినహా అమెరికా సైతం స్వతంత్రించి నిర్ణయాలు ప్రకటించలేదు. అక్కడున్న సుమారు 23 లక్షల మంది పాలస్తీనా ప్రజలను తరలించి పునరావాసం కల్పించేందుకు అరబ్ దేశాలు ఏవి ముందుకు రావడం లేదు. ప్రస్తుత పరిస్థితులలో అది ఆచరణ యోగ్యమైన పరిష్కారం కూడా కాబోదు. దానితో సుడాన్, సోమాలియా వంటి తూర్పు ఆఫ్రికా దేశాలకు తరలించేందుకు చర్చలు జరుపుతున్నారు. హమాస్ పట్ల కఠినంగా మాట్లాడుతున్న ట్రంప్ వారిని తుదముట్టడించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తున్నది. పాలస్తీనా ప్రజలను అక్కడి నుండి తరలించి, గాజా భూభాగాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకొని, యుద్ధం కారణంగా కకావికలమైన ప్రాంతాన్ని బాగుచేసి, రియల్ ఎస్టేట్ అభివృద్ధి చేయాలని అమెరికా ప్రతిపాదిస్తుంది. ఇదే మాత్రం కార్యరూపం దాలుస్తుందో చెప్పలేం. ఇక ఉక్రెయిన్ విషయానికి వస్తే ఆ దేశాన్ని నట్టేట ముంచే, రష్యాతో చెలిమికి ట్రంప్ ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు చెబుతున్న శాంతి పరిష్కారం ప్రతిపాదనలు అటు రష్యా, ఇటు అమెరికాలకు ప్రయోజనం కలిగించడమే గాని, ఉక్రెయిన్‌కు ఎటువంటి భరోసా కల్పించే అవకాశం కనిపించడం లేదు. ఈ యుద్ధం ప్రారంభమైనదే ఉక్రెయిన్‌ను నాటోలో సభ్యదేశంగా చేర్చుకునేందుకు అమెరికా, ఐరోపా దేశాలు ప్రయత్నించడంతో. రష్యా మొదటి నుండి పెడుతున్న ప్రధానమైన షరతు నాటోలో చేరబోమని హామీ ఇవ్వాలని. తమ దేశ సరిహద్దుల్లోకి నాటో దళాలను అనుమతించడం రష్యా భద్రతకు ప్రమాదకరం కాగలదు. యుద్ధం ప్రారంభమైన రెండు వారాల్లోనే అటువంటి షరతుకు ఉక్రెయిన్ సుముఖత వ్యక్తం చేస్తూ రాజీకోసం సిద్ధపడుతున్న సమయంలో అమెరికా, ఐరోపా దేశాలు చేరి పడనీయలేదు. ఉక్రెయిన్ భద్రతకు తాము భరోసా అంటూ రెచ్చగొట్టాయి. ఇప్పుడు రాజీకోసం ఉక్రెయిన్ కొంత భూభాగం పోగొట్టుకొనేందుకు సైతం సిద్ధపడాలని ట్రంప్ చెబుతున్నారు. ఉక్రెయిన్‌లోని నాలుగు రాష్ట్రాలు, అంటే 20 శాతం భూభాగం ఇప్పుడు రష్యా అధీనంలో ఉన్నాయి. ఎటువంటి శాంతి ప్రతిపాదనలు సైతం ఆ భూభాగాల నుండి రష్యాను వెనుకకు పంపించే అవకాశాలు కనిపించడం లేదు. మరోవంక, ఉక్రెయిన్‌కు తాము చేసిన సైనిక సహాయానికి బదులుగా ఆ దేశంలోని అత్యంత విలువైన, అరుదైన లోహాలపై తమకు ఆధిపత్యం కల్పించాలని అమెరికా ఒత్తిడి తెస్తున్నది. అమెరికా 500 బిలియన్ డాలర్ల సైనిక సహాయం చేశామని చెబుతున్నది. వాస్తవానికి ఆ మొత్తంలో నేరుగా కేవలం 160 బిలియన్ డాలర్లు మాత్రమే ఉక్రెయిన్‌కు అమెరికా సహాయంగా ఇచ్చింది. మిగిలిన మొత్తాన్ని అమెరికాలోని ఆయుధ కంపెనీలకు అందజేసింది. ఆ విధంగా ఉక్రెయిన్ సహజ వనరులపై అమెరికా కన్నేసింది. మరోవంక, ఐరోపా దేశాల భద్రతకు తాను హామీ ఇవ్వలేనని ట్రంప్ చేతులెత్తేశారు. నాటో ఆర్టికల్ 5 ప్రకారం నాటోలోని ఏ సభ్య దేశంపై యుద్ధం జరిగినా అందులోని మొత్తం 32 సభ్య దేశాలు ఉమ్మడిగా సైనికంగా నిలబడాలి. కానీ ఇప్పుడు అమెరికా తోకాడించడంతో ఐరోపా దేశాలు ఆత్మరక్షణలో పడ్డాయి. దానితో అవి ఇప్పుడు ఉక్రెయిన్ కు సైనిక సహాయం అందించే పరిస్థితుల్లో లేవు. అందుకనే ఇప్పుడు ఫ్రాన్స్, జర్మనీ కలిసి 500 బిలియన్ డాలర్లతో ఉమ్మడి సైనిక వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించుకున్నాయి. అమెరికా ఇంకేమాత్రం తమకు సహాయకారి కాబోదని ఐరోపా గ్రహిస్తున్నది. ఈ పరిణామాలు అన్ని ఐరోపాలో మరింత అనిశ్చితకు అమెరికా ఆజ్యం పోస్తున్నట్లు స్పష్టం చేస్తున్నాయి. ట్రంప్ ప్రపాదిస్తున్న నెల రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను సూత్రప్రాయంగా ఆమోదిస్తూ, షరతులు ప్రకటిస్తున్న రష్యా కేవలం ఉక్రెయిన్ స్వాధీనంలోని కీలకమైన కురుస్క్ ప్రాంతాన్ని తిరిగి తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు కాలయాపన చేస్తున్నది. ఒక గ్యాస్ పైప్‌లైన్ లోపల కిలోమీటర్లు నడిచి లోపలకు ప్రవేశించి ఉక్రెయిన్ సేనలను రష్యా దళాలు ముట్టడించాయి. ఉక్రెయిన్ ఆగస్టులో కురుస్క్ లోపలకు చొచ్చుకుపోయేందుకు సాహసోపేతంగా సీమాంతర దాడి ప్రారంభించింది. రెండవ ప్రపంచ యుద్ధం దరిమిలా రష్యన్ భూభాగంపైకి అది అతిపెద్ద దాడిగా భావిస్తున్నారు. కొన్ని రోజుల్లోనే ఉక్రెయిన్ దళాలు వ్యూహాత్మక సరిహద్దు పట్టణం సుద్జాతో సహా వేయి చదరపు కి.మీ భూభాగాన్ని కైవసం చేసుకుని, వందలాది మంది రష్యన్లను యుద్ధ ఖైదీలుగా తీసుకున్నాయి. భవిష్యత్తులో శాంతి చర్చల్లో బేరసారాల్లో లబ్ధి పొందడం, తూర్పు ఉక్రెయిన్‌లో దాడులనుంచి రష్యన్ సైనికులను మళ్లించేలా ఒత్తిడి చేయడం లక్ష్యంగా ఆ దాడి నిర్వహించినట్లు కీవ్ వెల్లడించింది. అయితే, ఉక్రెయిన్‌పై ఆకస్మాత్తుగా దాడి జరపడం ద్వారా ఈ ప్రాంతాన్ని తమ స్వాధీనంలోకి తెచ్చుకోవడం ద్వారా రష్యా ఉక్రెయిన్‌కు దాదాపుగా కాల్పుల విరమణకు లొంగిపోవడం మినహా, ఎటువంటి బేరసారాలకు పాల్పడే అవకాశం లేకుండా చేస్తున్నది. కురుస్క్ ప్రాంతంలో ఉక్రేనియన్ సైనికులు 'తీవ్ర ఇబ్బందుల్లో' ఉన్నారని, రష్యన్ సైనికులు చుట్టుముట్టారని వెల్లడించిన ట్రంప్ తాను ప్రతిపాదిస్తున్న శాంతి ప్రతిపాదనలకు సంబంధించిన ఎటువంటి వివరాలు వెల్లడించడం లేదు. భూభాగాలు, విద్యుత్ ప్లాంటులు, కొన్ని ఆస్తుల విభజన గురించి ఉండవచ్చంటూ అస్పష్టంగా చెబుతున్నాయి. ముఖ్యంగా ఉక్రెయిన్‌కు కీలకమైన ఐరోపాలోని అతిపెద్ద అణువిద్యుత్ ప్లాంట్ అయిన ఉక్రెయిన్‌లోని రష్యా ఆక్రమిత జపోరిజ్జియాకు తిరిగి ఇచ్చే ప్రతిపాదనలు సైతం కన్పించడం లేదు. శాశ్వత శాంతి ప్రతిపాదనగా రష్యా ఆక్రమించిన ఉక్రెయిన్ భూభాగాలను తిరిగి ఇచ్చేసే ఎటువంటి ప్రతిపాదనకు రష్యా సుముఖంగా ఉన్నట్లు కనిపించడం లేదు. ఈ విషయంలో ట్రంప్ సైతం పట్టుదలతో ఉన్నట్లు లేదు. ఉక్రెయిన్‌కు సైనిక సహాయం నిలిపివేయడం, ఐరోపా దేశాలను సైతం ఉక్రెయిన్‌కు సైనిక సహాయం అందించలేని పరిస్థితులు కల్పించడం ద్వారా ఉక్రెయిన్‌ను నిస్సహాయ పరిస్థితుల్లో నెట్టివేసే ప్రయత్నాలే కనిపిస్తున్నాయి. ట్రంప్ దృష్టి అంతా రష్యాతో చెడిపోయిన అమెరికా సంబంధాలను పునరుద్ధరించుకోవడం పైననే ఉన్నట్లు స్పష్టం అవుతుంది. అందుకోసం రష్యాపై విధించిన ఆంక్షలను తొలగించేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు వెల్లడి అవుతుంది. చైనా నుండి ఎదురవుతున్న సవాళ్ళను ఎదుర్కొనేందుకు రష్యా- చైనాల మధ్య కొంత దూరం సృష్టించాలని ఎత్తుగడగా కనిపిస్తున్నది.

# మద్యం సేవించి వాహనం నడిపితే నిండు ప్రాణాలు బలి








**మందుబాబులు ఇకనైనా మారండి..**
**మద్యం తాగి వాహనం నడిపితే జైలుకు వెళ్లాల్సిందే..**
**ప్రతిరోజు డ్రంకన్ డ్రైవ్..**

**రామాయంపేట,మార్చి19 (సూర్యరేఖ)** మద్యం తాగి వాహనాలునడిపితే తరచూ ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా...తాగే వారు మాత్రం తాగక మానడం లేదు.వాహనాలు నడిపేవారు మాత్రం నడపక మానడం లేదు.నిత్యం ఈ తంతు జరుగుతూనే ఉంది.అధికారులు వారు తగిన విధాలుగా ప్రయత్నాలు చేస్తున్న తాగి నడపడం మాత్రం మానుకోవడం లేదు.మద్యం సేవించి వాహనాలు నడపరాదు అంటూ అధికారులు ఆదేశించిన ప్రయాణీకుల్లో మాత్రం దృష్టి పెట్టడం లేదు. అధికారులు ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్న వాహనాదారులు మాత్రం తాగిన మైకంలో వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు గురి చేస్తున్నారు.డ్రింక్ అండ్ డ్రైవ్ లో దొరికి జైలుకు పోతున్న సందర్భాలు ఉన్న, ప్రయాణికుల్లో మాత్రం చలణం కనిపించడం లేదు.రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం తాగినడపడమే అని చాలామంది వాదిస్తున్న వారికి ఆలోచనలు మాత్రం రావడం లేదు. తాగిన మైకంలో ద్విచక్ర వాహనదారులు వారి ఇష్టాను రీతిలో వాహనాన్ని నడుపుతున్నారు. ఆదివారం వచ్చిందంటే చాలు ప్రధాన రహదారిపై వాహనాల జోరు పెరిగింది. విందులు,వినోదాల పేరుతో దైవదర్శనాలకు వెళుతూ వచ్చేవారు కొంతమంది అయితే,తాగినడిపేవారు ఎక్కువగా ఉన్నారు.

**వాహనదారుల తీరు మారాల్సిందే..**

తాగి నడిపిన పాపానికి కేవలం మనమే ఒకరికే కాకుండా ఎదుటి వ్యక్తులకు కూడా తీవ్ర నష్టం జరుగుతుంది.కొన్నిసార్లు ప్రాణ నష్టం కూడా వాటిల్లుతుంది.దీని ప్రభావం ఎన్నో కుటుంబాల పైన పడుతుంది. దీనితో వాహనదారులు సైతం తాగి వాహనాలు నడిపే ధోరణిని మానుకోవాలి, రామాయంపేట మండల ప్రాంతంలో తరచు ఏదో ఒక రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.ప్రాణాలు పోతూనే ఉన్నాయి.ఇప్పటికైనా వాహనదారులు మారితే అందరికీ మేలు కలుగుతుంది.

**తాగి నడిపితే జైలు శిక్ష తప్పదు..**
**- ఎస్సై బాలరాజు రామయంపేట**

మందుబాబులు మద్యం సేవించి వాహనాలతో రోడెక్కుతున్నారా అయితే మీకు జైలు శిక్ష తప్పదు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్న వారిని కఠినంగా శిక్షించి జైలు శిక్షలు విధిస్తున్నాయి. మద్యం మత్తులో వాహనం నడిపే వారికి ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదంటూ న్యాయస్థానాలు కఠినంగా ఆదేశాలు జారి చేసిన వాహనదారుల్లో మాత్రం భయం ఏర్పడడం లేదు.ఇటీవలె మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అమాయకమైన వారి ప్రాణాలు బలిగొన్న సంఘటనలు రోజు జరుగుతూనే ఉన్నాయి.వారికి కోర్టుల్లో జరిమానాలు జైలు శిక్షలు విధిస్తూనే ఉన్నారు.అయినా వాహనదారులలో మాత్రం మార్పు రావడం లేదు.మద్యం సేవించి రోడ్డుపై వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని చెబుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహించి మద్యం సేవించిన వారిని పట్టుకుని కేసులు చేస్తున్నాం..మద్యం సేవించి వాహనం నడపడం నేరం అన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.

# బెల్లంపల్లి శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు రద్దు చేయాలి





**సిఅండ్ ఎండికి వినతిపత్రం అందించిన,లాంగ్ వాల్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట సమితి నాయకులు**

**బెల్లంపల్లి,మార్చి19 (సూర్యరేఖ)**హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సింగరేణి ఎండి బలరాం నాయక్ ని కలసి శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు ద్వారా ప్రభావిత గ్రామాలైన బట్వాన్ పల్లి,పెర్కపల్లి,ఆకెనపల్లి,లింగపూర్,తాళ్ల గురిజాల గ్రామాల్లో భూగర్భ నీటి వనరులు తీవ్రంగా పడిపోయి ప్రభావిత గ్రామాల ప్రజల ప్రధాన జీవనాధారమైన వ్యవసాయానికి సాగునీరు అందక ప్రభావిత గ్రామాలు జీవనాధారం కోల్పోయి గ్రామాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని,వెంటనే శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు శాశ్వతంగా రద్దు చేసి ప్రభావిత గ్రామాలను రక్షించాలని సింగరేణి సి ఎండి బలరాం నాయక్‌కి వినతిపత్రం అందజేశారు. శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు వ్యతిరేఖ పోరాట సమితి ఫిర్యాదును సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో లాంగ్ వాల్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట సమితి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల సంక్షేమం కోసం పాటుపడతా..





**తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ**

**రామాయంపేట,మార్చి19 (సూర్యరేఖ)** బ్రాహ్మణుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతూ,వారి బాగోగుల కోసం తన జీవితం అంకితం చేస్తానని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ తెలిపారు.మంగళవారం తూప్రాన్ మండల కేంద్రంలోని దేవి గార్డెన్లో జరిగిన జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.బ్రాహ్మణులు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నారని,వారి అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమం కోసం బ్రాహ్మణ పరిషత్తును ఏర్పాటు చేసి నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బ్రాహ్మణుల సంక్షేమానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.బ్రాహ్మణ పరిషత్తుకు నిధులను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.తనపై నమ్మకం ఉంచి మూడు పర్యాయాలు తనను రాష్ట్ర అధ్యక్షునిగా సభ్యులందరికీ ఎన్నుకున్నారని ఆయన గుర్తు చేశారు.వచ్చే ఆదివారం రాష్ట్ర సంఘానికి ఎన్నికలు జరుగుతాయి ఆయన వివరించారు. మూడు పర్యాయాల పాటు తన పాలన నచ్చితే నాలుగో సారి అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని ఆయన కోరారు.మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సలాక రాజేశ్వర శర్మను ఆయన సభాముఖంగా అభినందించారు. ఈయన హాయంలో మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం రాష్ట్రంలోని ఆదర్శవంతమైన సంఘముగా పేరు తెచ్చుకుంటుందన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నెమలికొండ కిరణ్ కుమార్,జిల్లా బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి కాశీనాథ్ శర్మ, ఎన్నికల ప్రధాన అధికారి సోమయాజుల రవీందర్ శర్మ,ఎన్నికల సహాయకులు డి.జి.శ్రీనివాస శర్మ, శాస్త్ర మధుశ్రీ శర్మ,తూప్రాన్ డివిజన్ అధ్యక్షుడు సలాక ఆత్రేయ శర్మ,మెదక్ అధ్యక్షుడు లింగమూర్తి శర్మ,తో పాటు జిల్లాలోని అన్ని మండలాల నుండి బ్రాహ్మణులు,మహిళా సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**- మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా సలాక రాజేశ్వర శర్మ..**

2025-2028 మూడు సంవత్సరాలకు గాను జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికలు తూప్రాన్ లో జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా యువకుడు,అన్ని రంగాల్లో నిష్టాతుడైన సలాక రాజేశ్వర శర్మ ను(తూప్రాన్)సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే ప్రధాన కార్యదర్శిగా గిరి రాజు కాశీనాథరావు( మెదక్),కోశాధికారిగా గౌడిచర్ల హరికృష్ణ శర్మ (నర్సాపూర్) ఎన్నికయ్యారు.అలాగే ఉపాధ్యక్షులుగా డి.గిరిధర్ రావు,మెదక్ బి. నాగరాజు శర్మ (మెదక్),డి.మైత్రమ శర్మ, (మెదక్),మోహన్ రావు (తూప్రాన్), సహాయ కార్య దర్శులుగా ఎస్.ప్రవీణ్ శర్మ (మెదక్) ఆర్.రమేష్ శర్మ (మెదక్),కే ప్రమోద్, నర్సాపూర్.కే. వేణుగోపాల్ శర్మ (తూప్రాన్) ఎన్నికయ్యారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ..



**నిజాంపేట,మార్చి19(సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు యుఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నాయకుడు జగన్ మాట్లాడుతూ...చదువు ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో వ్యక్తి భవిష్యత్తును మారుస్తుందన్నారు.విద్యార్థి దశలోనే క్రమశిక్షణ నేర్చుకోవాలని,ఉన్నత చదువులకు వెళ్ళాలంటే పదవ తరగతి పరీక్షలు రాయాలన్నారు.ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బాబు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు..





**నిజాంపేట,మార్చి19(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలతో పాటు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...10 పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదువుకోవాలన్నారు. విద్యార్థులందరూ పరీక్షా సమయానికి హాజరై పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,రమేష్,శ్రీనివాస్ చారి,సుచరితరాణి,వందన, దేవయ్య,తదితరులు పాల్గొన్నారు.


## ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..



**నిజాంపేట,మార్చి19(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ రుసుము 25% తగ్గించిన నేపథ్యంలో ఎల్ఆర్ఎస్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని నిజాంపేట గ్రామ కార్యదర్శి నర్సింలు అన్నారు.ఎల్ఆర్ఎస్ 2020లో దరఖాస్తు చేసుకున్నటువంటి ప్లాట్ల యజమానులకు 25% రాయితీ క్రమబద్ధీకరణ చేసుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు.ఇట్టి అవకాశాన్ని ఎల్ఆర్ఎస్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బెల్లంపల్లి పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ పెన్స్ పంపిణీ..

**న్యాయ పరిషత్ ప్రెసిడెంట్ నల్లుల సంగీత**




**బెల్లంపల్లి,మార్చి19 (సూర్యరేఖ)** బెల్లంపల్లి న్యాయపరిషత్ ప్రెసిడెంట్ నల్లుల సంగీత ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో 10వ తరగతి పరీక్ష దృష్టిలో పెట్టుకొని 115 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్స్.అందజేశారు.ఈ సందర్భంగా నల్లుల సంగీత మాట్లాడుతూ...పరీక్ష బాగా రాసి వారి కుటుంబసభ్యులకు,పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్, మమతా,స్కూల్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ..




**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జనవరి19(సూర్యరేఖ)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హబ్సిగూడ ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదువుతూ ఈ నెల 21వ తేదీన జరగబోయే పరీక్షలకు పరీక్ష సామాగ్రిని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులందరికీ ఎగ్జామ్ పాడ్, పెన్ను పెన్సిల్,షార్ప్నర్, రబ్బర్,స్కేల్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ జడ్పీఎస్ఎస్ స్కూల్ ప్రిన్సిపల్, ఆఫీసర్స్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కంది ఆగిరెడ్డి, సుధాకర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర నాయక్ (ధర్మా) ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్,చింతల బాబు, డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, మురళీకృష్ణ ముదిరాజ్, రాజన్న ,వెంకటేష్, జావీద్, సాయి, షబ్బీర్,సుమన్ నాయక్, సాయి కిరణ్,సాయి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మందలించారని మనస్థాపంతో యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య



**నిజాంపేట,మార్చి19(సూర్యరేఖ)** మండలం కేంద్రానికి చెందిన గరుగుల భాను(18) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివి ఇంటి వద్దనే ఉంటున్నాడు.చదువుకోమంటే చదువుకోలేదని పనికి వెళ్లడం లేదని ఖాళీగా తిరుగుతున్నాడని.దీంతో ఏదైనా పని చూసుకోవాలని తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపానికి గురైన భాను మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఉండగా అది చూసి అతను బ్రతికి ఉన్నాడేమో అని అనుమానంతో కిందకు దించి దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోనే మరణించడం జరిగింది. మృతుడి తండ్రి రాజు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభమైనట్లు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## బెల్లంపల్లి ఆటో డ్రైవర్ల గొప్ప మనసు..



**బెల్లంపల్లి,మార్చి 19 (సూర్యరేఖ)** అసలే వేసవికాలం ఆటోలకు గిరాకీ అంతగా ఉండదు.. ఆ 3 చక్రాలు తిరిగి తేనే వారి కుటుంబం నడుస్తుంది.ఇలాంటి పరిస్థితుల్లోనూ మానవత్వం చాటుకుంటున్నారు.బెల్లంపల్లి ఆటోడ్రైవర్లు సమయానికి పరీక్షాకేంద్రానికి చేరుకోలేక విద్యార్థులు అవస్థలు పడుతుంటారు.వారిని చూసి ఆటోవాలాల మనసు చలించింది.మూడేళ్లుగా విద్యార్థుల కోసం ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ...పారిశుద్ధ్య విషయంలో బెల్లంపల్లి కమిషనర్ కు ఎన్నోసార్లు విన్నవించిన డంపింగ్ యార్డ్ అక్కడినుండి తరలించక, దుర్వాసన వస్తుందని ఏదో నామమాత్రం మేము తీసేసామని, ఇప్పుడు అక్కడ వాసన అదే తీరుగా వస్తుందన్నారు. పూర్తిగా శుభ్రం చేసి ప్రజలకు దుర్వాసన రాకుండా చేయాలని కోరుతున్నానని తెలిపారు.

## చిల్కానగర్ మహిళా భవన్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల గీతా**



**ఉప్పల్,మార్చి19 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని మహిళా భవన్ శిధిల అవస్థకు చేరిందని,వర్షాకాలంలో స్లాబ్ కురుస్తుందని,పాడైపోయిన కిటికీల,తలుపుల మరమ్మత్తు చేయాలని,కరెంటు వ్యవస్థ కూడా పూర్తిగా షార్ట్ సర్క్యూట్ అయ్యి కరెంట్ లేక ఇబ్బంది పడుతున్నామని,గ్రౌండ్ ఫ్లోర్ లో స్కూల్ పిల్లలకు విద్యుత్ సప్లై లేక ఇబ్బంది అవుతుందని బిల్డింగ్ కు కొత్త పెయింట్ వేయించాలని స్కూల్ ప్రిన్సిపల్ చెప్పిన వెంటనే పైన వివరించిన పనులకు ప్రతిపాదనలు పంపించి ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సహకారంతో జరుగుతున్న పనులను బుధవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...మహిళా భవన్ శిధిలావస్థకు చేరిందని చెప్పిన వెంటనే మహిళా భవన్ ను రిపేర్ పనులన్నీ పూర్తి చేయించామని తెలుపుతూ భవనాన్ని మళ్ళీ ఉపయోగంలోకి తీసుకువస్తామని తెలిపారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి.ఇ.వెన్నెల్ గౌడ్, ఏఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల రెడ్డి,కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్ శ్యామ్, బాలు,మౌలాలి, కాంట్రాక్టర్ సురేష్,మొదలగు వారు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలి: కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**నాచారం,మార్చి19 (సూర్యరేఖ)** ప్రతి ఒక్క ముస్లిం భక్తిశ్రద్ధలతో నియమనిబంధనలతో సంతోషంగా జరుపుకునే పండుగ రంజాన్ పండుగ అని నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ పేర్కొన్నారు.రంజాన్ మాసంలో నాచారంలోని 9 మసీదుల వద్ద ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని వారి వారి మసీదుల వద్ద ఉన్న సమస్యలను మసీదు పెద్దలు బుధవారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో సమావేశమై కోరడం జరిగింది.ఇదే సమయంలో ప్రభుత్వం నుండి ప్రతి సంవత్సరం వచ్చే ఇఫ్తార్ విందుల ఖర్చు కొరకు రెండు మసీదుల ఎంపిక కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్లోని 9 మసీదుల ప్రెసిడెంట్ సెక్రటరీలు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి ప్రభుత్వం మొండి చెయ్యి..

**మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 15% నిధులు కేటాయించాలి..**
**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ డిమాండ్..**



**రామాయంపేట,మార్చి19 (సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యాశాఖకు గత ఏడాది కంటే 0.20% కేటాయింపులు తగ్గాయని,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15% ఇచ్చిన హామీకి బడ్జెట్లో కేటాయించిన దానికి పొంతనలేదని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ తెలిపారు.బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందించారు.ప్రస్తుత బడ్జెట్లో కేవలం విద్యకు కేటాయించింది. రూ.23108 కోట్లు అని (7.57%).గత సంవత్సరం రూ.274058 కోట్ల బడ్జెట్ లో విద్యకు కేటాయించింది రూ. 21292 కోట్లు(7.77%) అంకెల్లో రూ.1816 కోట్లు పెరిగినట్లుగా ఉన్నప్పటికీ శాతాల్లో చూస్తే గత సంవత్సరం కంటే తగ్గిందన్నారు. విద్యాశాఖ పరిధిలో ఉన్న 26067 పాఠశాలలను గాలి కొదిలేసి,రెసిడెన్షియల్,యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతున్నదని. గురుకులాల్లో చదివేది 5.5 లక్షల మంది మాత్రమేనని,అదే ప్రభుత్వ, జిల్లాపరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 16 లక్షల మంది వరకు ఉండగా,వారిలో అత్యధికులు బడుగు బలహీన వర్గాల వారు బాలికలు ఉన్నారన్నారు.వీరికి నాణ్యమైన విద్య అందించడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవునని,విద్యాశాఖ పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు,మెరుగైన మధ్యాహ్న భోజనం అందించేందుకు,నాణ్యమైన విద్యను అందించడానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యకు 15% నిధులు కేటాయించాలని,అలాగే 1023 ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉండగా 662 రెసిడెన్షియల్ స్కూల్ లకు సొంత భవనాలు లేవని, ఉన్నవాటికి కేటాయించకుండా కొత్తగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11600 కోట్లు కేటాయించిందని,ఇక మిగిలింది ఏందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ప్రశ్నించారు.

## బిజెపి నూతన స్టేట్ కౌన్సిల్ సభ్యుడు రాములుగౌడ్ కు సత్కారం..



**శంకర్పల్లి ,మార్చి19(సూర్యరేఖ)** బిజెపి నూతన స్టేట్ కౌన్సిల్ సభ్యుడుగా ఎన్నికైన రాములు గౌడ్ ని బుధవారం వారి నివాసంలో చేవెళ్ల యువ నాయకులు డా.మల్గారి వైభవ్ రెడ్డి,చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు లీలావతి బయానంద్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా,శంకర్పల్లి మున్సిపల్ ప్రెసిడెంట్ దయాకర్ రెడ్డి,దళిత మోర్చా మాజీ అధ్యక్షులు గాలయ్య,ఎంకేపల్లి గ్రామ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి,న్యాయవాది చెగురి ప్రవీణ్,శ్రీకాంత్ రెడ్డి,భార్గవరెడ్డి, జయ సింహా రెడ్డి,దండురామ్ మోహన్,ప్రవీణ్,గాజులగూడెం నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి




**శంకర్పల్లి,మార్చి19(సూర్యరేఖ)** శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం మద్య రాత్రి అందాజ 01 గంటల సమయంలో హర్ష వర్దన్ రెడ్డి (30) పిల్లిగుండ్ల గ్రామ నివాసి,సుబిషి కనస్ట్రక్షన్ శంకరపల్లిలో సైటు ఇంజినీరుగా పనిచేస్తూ తిరిగి ఇంటికి తన ద్విచక్ర వాహనం పైన వెళున్న సమయంలో బుల్కాపూర్ రైల్వే అండర్ పాస్ దాటగానే గుర్తు తెలియని వాహనం వెనకవైపు నుండి ఢీకొనడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు డివైడర్ కి ఢీకొనడంతో తలకి,ఇతర శరీర బాగాలకు బలమైన గాయాలు తగలటంతో,చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గ మద్యంలోనే మృతి చెందాడు.ఇట్టి విషయమై మృతని సోదరుడు దృవ తేజ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినారు.ఇట్టి సందర్భంగా ద్విచక్ర వాహణదారులంతా హెల్మెట్ తప్పని సరిగా దరించాలని శంకరపల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## ఏకసభ్య కమీషన్ కాదు ఏకపక్ష కమీషన్

**జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్**



**ఉప్పల్,మార్చి19(సూర్యరేఖ)** ఏక సభ్య కమిషన్ ను నిర్వహిస్తూ కమిషన్ ను ఉప్పల్ రింగ్ అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల జెండాతో మాలమహానాడు నిరసన కార్యక్రమం నిర్వహించారు.జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మనువాదాన్ని మళ్ళీ తేవడానికే యస్సీ వర్గీకరణ బిల్లు అని వర్గీకరణను మొదట బీజేపీ రాష్ట్రాలలో చేయాలని,అడిగే దమ్ము లేద లేదన్నారు.బిల్లును సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ పేరుతో ఏర్పాటు చేసింది ఏకసభ్య కమీషన్ కాదు,ఏకపక్ష కమీషన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాదిగ, మాదిగ ఉపకులాలకు ఏకపక్షమైన రిపోర్ట్ అని వెల్లడించారు.శాస్త్రీయత లేని బిల్లు అది,శాస్త్రీయత ఉంటే కమీషన్ రిపోర్ట్ ఎందుకు భయట పెట్టడం లేదు.? వర్గీకరణ చేయడం,మాలల్ని అణిచివేయడమే లక్ష్యంగా పాలకులు,పార్టీలు ఒకటయ్యాయని ఆరోపించారు.మాలల అస్థిత్వాన్ని దెబ్బతీయడం కోసమే ప్రభుత్వం,ప్రతిపక్షం,అన్ని పక్షాలు ఒకటయ్యాయని,మాల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి తలొగ్గారని స్పష్టం చేశారు. మాలమహానాడు ఉద్యమాన్ని పాలకులు నీరుగార్చారని ఆరోపించారు.మాలలు ప్రత్యక్ష ఉద్యమాలను చేపట్టాలి,న్యాయ పోరాటం,రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలి,త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి దార సత్యం,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు,రాష్ట్ర ఉపాద్యక్షులు నాయకోటి రవికాంత్,రాష్ట్ర కార్యదర్శి రెడ్డిమళ్ళ కృష్ణ, నాయకులు శంకర్ బాబు,మహేష్,నరేష్,పడిగం ఆంజనేయులు, అల్లిబిల్లి మహేందర్ పడగం రామ్ నర్సయ్య,దేవుళ్ళ పురుషోత్తం,పాడిశెట్టి కృష్ణ, మంచిళ్ళ శ్రీనివాస్,కొంద్ర రాములు,తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు





**శరవేగంగా పార్కుల అభివృద్ధికి చర్యలు..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**రాజేంద్రనగర్,మార్చి19** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటీ హార్టికల్చర్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...డివిజన్‌లో తాను కార్పొరేటర్‌గా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.కోట్ల రూపాయలను వెచ్చించి అనేక కార్యక్రమాలు రూపొందించి పూర్తి చేశామన్నారు. అయితే పార్కులు,ఉద్యాన పంటలను పెంపొందించి డివిజన్‌ను హరిత డివిజన్‌గా తీర్చిదిద్దడం జరుగుతుందని వివరించారు.డివిజన్ పరిధిలోని పలు పార్కుల గురించి హార్టికల్చర్ సిబ్బందితో సుదీర్ఘంగా చర్చించినట్లు వివరించారు.ఇందులో పద్మశాలిపురం పార్క్, సారధి యూత్ క్లబ్ జిహెచ్ఎంసి పార్క్,హనుమాన్ దేవాలయం కళ్యాణ మండపం పార్క్ పనులపై చర్చించారు. వీలైనంత త్వరగా మంజూరు చేయించి పనులు ప్రారంభమయ్యే విధంగా చూడాలని,ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని తగిన నీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. పార్కు సుందరీకరణ పనులపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించామన్నారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అర్బన్ బయోడైవర్సిటీ రాజేంద్రనగర్ సర్కిల్ మేనేజర్ అశోక్,ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ కృషి





**ప్రజాభిప్రాయ సేకరణతో అనేక సమస్యల పరిష్కారం..**

**మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**

**మణికొండ,మార్చి19** మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ కృషి చేయడం జరుగుతుందని మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.ప్రజలు ఎక్కడ సమస్యలు ఎదుర్కొన్నా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట పుప్పాలగూడ పరిధిలోని బిఆర్సీ ప్రాంతంలో ఉన్న సాయిచంద్ర కాలనీలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. అందులో భాగంగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల ప్రజలు హైటెక్ సిటీ, గచ్చిబౌలి, నానక్ రాంగూడల రాకపోకలకు సాయిచంద్రకాలనీలో ఉన్న రెండు రోడ్లను ఉపయోగిస్తున్న కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొని ఉందని,రోడ్ ఫేసింగ్ లో ఉన్న ఇళ్ల నుంచి ప్రజలు బయటకు రావాలంటేనే ట్రాఫిక్ కారణంగా భయపడుతున్నారని,ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా స్పీడ్ బ్రేకర్ అమర్చాలని ప్రతి ఒక్కరూ కోరినట్లు తెలిపారు. కాలనీలో రెండు పార్కులు పరిశుభ్రత లేదన్నారు. ఓపెన్ జిమ్ ఉన్న చిన్న పార్కు ప్రాంతంలో మున్సిపాలిటీ వారు వేసిన టైల్స్ ను తొలగించడం,ఆ పార్క్ గేటు వద్ద రోబో సాండ్ పోసి పార్కును నిరుపయోగంగా ఉంచడమైందని తెలిపారు. పుప్పాలగూడ స్మశాన వాటిక పక్క నుంచి బిఆర్సీకొచ్చే రోడ్డు చిత్ర విచిత్రంగా మలుపులు తిరిగి ఉందని, వాహనాలు ఢీకొట్టే ప్రమాదముందని తెలియజేశారు. స్మశాన వాటిక పక్కన హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారు 1 ఎంఎల్డీ రిజర్వాయర్ కట్టి సాంకేతక కారణాల వలన వాడుకలోకి తీసుకురాకపోవడం వింతగా వుందని, ప్రస్తుత నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని వాడుకలోకి తీసుకు రావాలన్నారు. పుప్పాలగూడ ధోబి ఘాట్ ను అభివృద్ధి చేయాలన్నారు. రాత్రిపూట కుక్కల బెడద నుంచి ఉపశమనం పొందేందుకు వీధి శునకాల సంరక్షణ కొరకు తొందరగా షెల్టర్ హోమ్ నిర్వహించాలని స్థానికులు కోరారు. సంబంధిత అధికారులపై సమస్యలపై దృష్టి కేంద్రీకరించి వెంటనే చర్యలు తీసుకోవాలని మణికొండ బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,గోరుకాంటి విఠల్, సంఘం శ్రీకాంత్, దిలీప్, యాలాల కిరణ్,భాను చందర్, సుమనళిని,రమణ మూర్తి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మండలిలో ఉద్యమకారుల అంశంపై మాట్లాడాలి

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వినతి



**తుర్కయంజాల్,మార్చి19(సూర్యరేఖ)**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లురి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆమె నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం,పెన్షన్ మంజూరు చేస్తామని హామీలు ఇవ్వడం జరిగిందన్నారు.కాని నేటి వరకు ప్రారంభించలేదన్నారు.కావున ప్రస్తుతం జరుగుతున్న శాసనమండలి సమావేశాలలో ఉద్యమకారుల హామీల అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందిస్తూ కచ్చితంగా తెలంగాణ ఉద్యమకారులకు అండగా నిలుస్తానని,ఉద్యమకారుల అంశాన్ని మాట్లాడుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకి రెడ్డి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి,దక్షిణ తెలంగాణ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్యామల,గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ జగన్ యాదవ్,బాబూలాల్ పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

### జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్,మార్చి19 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మెదక్ జిల్లా పరిధిలో ఈ నెల 21 వ తేదీ నుంచి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ విధించినట్లు తెలిపారు. పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని,పరీక్ష కేంద్రాల వద్ద నుండి 500 మీటర్ల వరకు ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ ప్రజలు గుమిగూడవద్దని తెలిపారు.పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీసు అధికారులు పరీక్షల సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసు స్టేషన్లో నుంచి పరీక్ష పత్రం, పరీక్షా కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని,పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. పరీక్షా సమయానికి గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని,మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి సూచించారు.

## పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు..



**మందమర్రి,మార్చి 19(సూర్యరేఖ)** మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పారదర్శకంగా సింగరేణి కంపెనీ క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ అన్నారు.బుధవారం మందమర్రి ఏరియ సిఈఆర్ క్లబ్ లో సింగరేణి ఎన్సిడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ కౌన్సిలింగ్ కు మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియలకు 93 క్వాటర్స్ ప్రకటించగా,54 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా,సీనియార్టీ ప్రకారం 21 మంది ఎన్సిడబ్ల్యూఎ ఉద్యోగులకు సీనియారిటీ ప్రాతిపాదికన క్వార్టర్లు కేటాయించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుం దర్,డీజీఎం ఐఈడి రాజన్న,డివై పిఎం మైత్రేయ బంధు, రాజలింగు (ఒఎస్),తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవం

**ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**





**శివంపేట,మార్చి19(సూర్య రేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని కొత్తపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ తల్లి తృతీయ వార్షిక మహోత్సవానికి స్థానిక నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్,జిల్లా జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ మన్సూర్,మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి లాయక్,గ్రామ గౌడ కులస్తులు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్



**శివంపేట,మార్చి19(సూర్య రేఖ)** మెదక్ జిల్లా డీఈవో రాధాకిషన్ శివంపేట మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ సమయ పాలన పాటించాలని,లేని యెడల శాఖపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.ఇందులో భాగంగా జడ్పీహెచ్ఎస్ చండీ పాఠశాలలో ప్రార్థన సమయానికి హాజరయ్యారు.ఆ తర్వాత పిఎస్ చండీ పాఠశాలను,అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ గోమారం పీఎస్,ఎస్సీకాలనీ గోమారం పీఎస్,శివాలయం నగర్ పీఎస్,చిన్నగొట్టిముక్కల జెడ్పిహెచ్ఎస్,చిన్న గొట్టిముక్కల పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ కంప్యూటర్ ఆధారిత బోధనా విద్యను పరిశీలించారు.వెనుకబడిన విద్యార్థులకు మెరుగైన విద్యా అందించడం కోసం కంప్యూటర్ ఆధారిత బోధన జరుగుతుందని అన్నారు.పిఎస్ చండీ,పిఎస్ చిన్న గొట్టుముక్కల పాఠశాలలో జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రోగ్రాం డిఇఓ పరిశీలించారు.ఇందులో భాగంగా ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శివంపేట మండల ఎంఈఓ బుచ్చనాయక్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు సిఆర్పిలు దాసు, రవీందర్,అంజ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సేవలో ఎమ్మెల్సీ అంజి రెడ్డి

**జగిత్యాల :** బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి కుటుంబ సమేతంగా బుధవారం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అంజిరెడ్డికి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణాలతో స్వాగతం పలికారు.అనంతరం అంజన్న ను దర్శించుకోగా అంజిరెడ్డి గోత్ర నామధులతో పూజారులు అర్చనలు చేసి ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, భావన ఋషి , మ్యన మహేష్ బాబు, బండారి మల్లికార్జున్,మల్యాల మండలం సీనియర్ నేత బొట్ల ప్రసాద్, మల్లేష్ యాదవ్, బింగి వేణు , బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94 వ వర్ధంతిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి

**భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ 94వ వర్ధంతి గోడ పత్రిక ఆవిష్కరణ**

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడోత్సవాలు**




**తుర్కయంజాల్,మార్చి19(సూర్యరేఖ)** భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి శివకుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రూపొందించిన గోడ పత్రికను ఇంజాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ. భగత్ సింగ్ జీవితం భారతదేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అలాంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన భాద్యత పాలకులదేనని వారు ఉద్ఘాటించారు. భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని వారు డిమాండ్ చేశారు.ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు,నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని,స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా,నేటి కాలంలోనైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే,దేశ ద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాద శక్తులు నెరవేరుస్తున్నాయని ధ్వజమెత్తారు. సామాజిక, న్యాయం,లౌకిక వాదన పరిరక్షణ, శాస్త్రీయ సోషలిజం, తీవ్ర వాదానికి వ్యతిరేకంగా శాంతి స్థాపన కోసం, అశ్లీల సాహిత్యం అశ్లీల సినిమాల నిషేధం కోసం దేశాన్ని చీల్చడానికి కుట్రలు చేసే వచ్చిన్నకర శక్తులకు వ్యతిరేకంగా, దేశ ఐక్యత,సమైక్యత కోసం ఏఐవైఎఫ్ కృషి చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడోత్సవాలు,డ్రగ్స్,మత్తు పదార్థాల వ్యతిరేక కాంపెయిన్, యువకవి గాయకుల సమ్మేళనం,రక్తదాన శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు,వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు, సదస్సులు, ర్యాలీలు, కాగడాల ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ప్రవీణ్, గోవర్ధన్, వివేక్, చరణ్, శివ, అఖిల, మౌనిక, స్వాతి,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# తన భర్త మృతికి కారకులపై కఠిన చర్యలు చేపట్టాలి

**కేసు విచారణలో సాక్షులతో దురుసుగా ప్రవర్తించిన రైల్వే ఎస్సై మృతుని భార్య భాగ్యలక్ష్మి**



**మందమర్రి,మార్చి19(సూర్యరేఖ)** తన భర్త వినయ్ మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుని భార్య నస్పూర్ భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు.పట్టణంలోని రామన్ కాలనీకి చెందిన నస్పూరి వినయ్ ఇటీవల ఆత్మహత్య చేసుకాగా తనకు న్యాయం కావాలని కోరుతూ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తన భర్త ఆత్మహత్య చేసుకోవడానికి ఒడ్నాల శ్రీనివాస్ అతని భార్య ఒడ్నాల మమత ప్రేరేపించారని ఆమె స్పష్టం చేశారు.తన భర్త (మృతుడు వినయ్)ను మమత తన వలలో వేసుకుందని దానికి సంబంధించిన ఫోటోలను, మీడియా ఎదుట ప్రదర్శించారు.ఒడ్నాల శ్రీనివాస్ అతని మిత్రులు నరేందర్,సురేందర్,రాజిరెడ్డి అనే వ్యక్తులు పలుమార్లు వినయ్ పై దాడి చేశారని కన్నీటిపర్యంతం అయింది.తరచూ దాడులతో వినయ్ మానసికంగా తీవ్ర ఆవేదన చెందారని,ఈ నేపథ్యంలో పలుమార్లు వినయ్ ఆత్మహత్య యత్నం చేసుకోగా తాము అడ్డుకున్నామని తెలిపింది. అయినప్పటికీ వేధింపులు ఆగకపోవడంతో గతనెల వినయ్ ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తెలిపింది.వినయ్ మృతి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు స్పష్టం చేసింది.మంచిర్యాల రైల్వే పోలీస్ స్టేషన్ లో సైతం ఫిర్యాదు చేశామని,విచారణ పేరిట రైల్వే ఎస్సై సాక్షులను ఇష్టానుసారంగా దుర్భాషలాడారని ఆమె ఆరోపించారు.రైల్వే పోలీసుల తీరుపై ఆమె అనుమానం వ్యక్తం చేశారు.రైల్వే పోలీస్ స్టేషన్ నుండి ఈ కేసును మందమర్రి పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయాలని కోరారు.ఈ ఘటనపై పోలీసులు సత్వర చర్యలు తీసుకోవాలని వినయ్ మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, తమకు న్యాయం కావాలని డిమాండ్చేశారు.లేని పక్షంలో సామూహిక ఆత్మహత్యలు చేసుకుంటామని మృతుని భార్య కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు 10వ తరగతి కీలకం

**సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్**



**మందమర్రి,మార్చి19(సూర్యరేఖ)**విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి కీలకమని,వీటి ఫలితాలపైనే వారి భవిత ఆధారపడి ఉంటుందని సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్ అన్నారు.బుధవారం పట్టణంలోని సింగరేణి పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం ముగించుకున్న పదో తరగతి విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ముందు నుంచే ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవడం వల్ల ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడంతో పాటు మంచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకోవడానికి వీలుంటుందని అన్నారు.వార్షిక పరీక్షల్లో అద్భుత ఫలితాలతో అద్భుత జిపిఏలు సాధించి సింగరేణి పాఠశాలకు,తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని అన్నారు.అనంతరం ఎస్ఎస్సీ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు హాల్ టికెట్లు పరీక్ష ప్యాడ్ లను ఆయన అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# 3జిల్లా లో పదవతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల :** జగిత్యాల జిల్లాలో పదవతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆదేశించారు..బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాధికారి,చీఫ్ సూపర్డింట్ వెహికల్ ఇంచార్జ్, సిట్టింగ్ స్వాడ్, ప్రిన్సిపల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో మొత్తం 67,పరీక్ష కేంద్రాలలో 11,865 మంది విద్యార్థులు బ్యాక్ లాగ్ విద్యార్థులు 285 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21,వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయని అన్నారు.అన్ని పరీక్షలను ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించను న్నట్లు తెలిపారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. సీసీ టీవీ కెమెరాల నిఘాలో పరీక్షలను జరుగుతాయని అన్నారు.పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైల్ ఫోన్స్ స్మార్ట్ వాచ్లు అనుమతి లేదని అన్నారు.ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు ఉంటుందని పరీక్ష జరుగుతున్నంత సేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని.

## నర్సాపూర్ లో ఇఫ్తార్ విందు



**శివంపేట,మార్చి19(సూర్య రేఖ)** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మైనారిటీ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ లో గురువారం సాయంత్రం 6 గంటలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ముస్లిం సోదరులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యల హాజరుకావాలని జిల్లా జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,మండల మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్ తెలిపారు.

## బెల్లంపల్లి బాధితురాలికి న్యాయం చేశాం

**బెల్లంపల్లి ఎమ్మార్వో జ్యోత్స్న**



**బెల్లంపల్లి,మార్చి19(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం పెరికపల్లిలో ఇంటి ఆక్రమణపై బాధితురాలికి న్యాయం చేసినట్లు తహశీల్దార్ జ్యోత్స్న పేర్కొన్నారు.గత సోమవారం సత్తమ్మ అనే మహిళ తన ఇంటిని సుమన్ అనే వ్యక్తి ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని పౌర వివాద పరిష్కార వేదికలో దరఖాస్తు చేసిందన్నారు. బుధవారం ఘటనా స్థలానికి వెళ్లి వివరాలను తెలుసుకొని సత్తమ్మ ఇంటిని ఆక్రమణకు ప్రయత్నం చేయవద్దని సుమన్ను హెచ్చరించినట్లు చెప్పారు.ఎవరైనా,తమకు కానీ ఆస్తి తమదని లాక్కునే ప్రయత్నం చేస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని,అలాగే ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వేముల నరేందర్ రావు




**అచ్చంపేట,మార్చి19(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా వేముల నరేందర్ రావు నియమితులయ్యారు.ఈ మేరకు బుధవారం రంగాపురం గ్రామం ఉమామహేశ్వర దేవస్థానంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట సోషల్ మీడియా కన్వీనర్ గోవింద్ అనిల్ కుమార్, రంగాపూర్ గ్రామ బిజెపి కార్యకర్తలు గండికోట తిరుపతయ్య,కేతావత్ శంకర్ నాయక్,కాట్రావత్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వైద్యశాలలను తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సృజన




**శివంపేట,మార్చి19(సూర్య రేఖ)** శివంపేట్ మండల కేంద్రంలోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ప్రైవేట్ ఆసుపత్రిని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సృజన సందర్శించి తనిఖీ చేశారు.మిగతా రెండు ప్రైవేట్ వైద్యశాలలను తనిఖీ చేద్దామని వెళ్లగా వైద్యశాలలు మూసివేసి ఉన్నాయి.అనంతరం శివంపేట్ లో గల పిహెచ్ సి కేంద్రాన్ని సందర్శించి టిబి రోగులకు పోషణ కిట్స్ అందజేశారు.పిహెచ్ సిలో వైద్య సేవలు నిర్వహిస్తున్న డాక్టర్ సాయి సౌమ్యను ఆసుపత్రి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆమె తెలియజేశారు.

## కృతిక కర్రీ పాయింట్ ను ప్రారంభించిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,మార్చి19(సూర్యరేఖ)** యువత ఎటువంటి చెడు దారి లో నడువకుండా వ్యాపారం లో నిమగ్నమై మంచి అభివృద్ధి చెందాలని ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ సూచించారు.బుధవారం ఉప్పల్ నియోజకవర్గం హబ్సీగూడ డివిజన్ లో ఆర్టీసీ కాలనీలో బద్రి కృతిక యువకుల కర్రీస్ పాయింట్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర్ సాయి కిరణ్ గౌడ్,రఘు,చోటు, శివ, కాలనీవాసులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థిక సాయం



**బెల్లంపల్లి,మార్చి19(సూర్యరేఖ)** గాయత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంబాల జ్యోతి, నర్సయ్యల 25వ వివాహ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా బుధవారం కంబాల నర్సయ్య తాండూరు మండలంలోని గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన ఎమ్మర్ల వెంకటేష్ కావేరిలా కూతురు వివాహానికి క్వింటాలు బియ్యం,రూ.5016 ఆర్థిక సాయం చేసి గొప్ప మనస్సు చాటుకున్నారు.అలాగే మాదారం టౌన్ షిప్ కు మీస యాదగిరి భార్యకు పక్షవాతంతో మంచం పట్టగా దయనీయ స్థితిలో ఉన్న ఆ పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ చిరుసాయంగా రూ.5 వేల ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు.

## కర్చల్ నుండి రామోజీపల్లి,పీపాడ్ పల్లి చౌరస్తా మధ్య రోడ్డుకు మోక్షం ఎప్పుడో..?

**రోడ్డు బాగుచేసి ప్రజల కష్టాలను తీర్చాలని కోరిన కర్చల్ బిఆర్ఎస్ యువ నాయకుడు దాడు వై పవన్ కుమార్**



**అందోల్,మార్చి19(సూర్యరేఖ)** సంగారెడ్డి రాయికోడ్ మండలం కర్చల్ నుండి మహమ్మదాపూర్, పీపడ్ పల్లి వరకు ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ్మ హయాంలో రోడ్డు నిర్మాణం చేసినట్లు కర్చల్ బిఆర్ఎస్ యువ నాయకుడు దాడు వై పవన్ కుమార్ తెలిపారు.ఇప్పుడు రాయికోడు మండల కేంద్రానికి వెళ్లాలంటే రోడ్డు భయానకారంగా మారిందన్నారు.ఎక్కడ చూసినా గుంతలే వాహనదారులకు రైతులకు చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. కర్చల్, మోర్టగా, మామిడిపల్లి ,ఇందూర్, ముస్తఫపూర్, నాగన్ పల్లి చుట్టూ గ్రామాల ప్రజలు రాయికోడ్ మండలానికి తరచూ వెళుతుంటారన్నారు.కావున రాజకీయ నాయకులు అధికారులు వెంటనే స్పందించి ఖర్చుల నుంచి రాయికోడ్ కు వెళ్లి రహదారిని వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజల కష్టాలను తీర్చాలని అధికారులను ప్రజలు కోరారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం..

**బీసీ బిల్లు ఆమోదం అభినందనీయం..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను సన్మానించిన జ్యోతిబాపూలే ఉత్సవాల కమిటీ సభ్యులు**



**రాజేంద్రనగర్,మార్చి18** బీసీలకు విద్య,ఉద్యోగ,రాజకీయ అంశాల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లును శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించడం సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ చారిత్రాత్మకమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. బీసీ బిల్లు అసెంబ్లీ లో ఆమోదం పొందడంతో రాజేంద్రనగర్ సర్కిల్ మహాత్మ జ్యోతిబాపూలే ఉత్సవాల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ అంశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వ్యవహరిస్తున్నదని ఇందుకు నిదర్శనం ఈ బిల్లు ఆమోదం పేర్కొన్నారు.ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని అన్నారు.దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాడని కొనియాడారు.ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ప్రకటించడం హర్షనీయమని మహాత్మ జ్యోతిబాపూలే ఉత్సవాల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణమాచారి తెలిపారు. బిల్లుకు మద్దతు తెలిపిన బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం,సిపిఐ పార్టీ నేతలకు బీసీ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో సత్యనారాయణ ముదిరాజ్,యాదయ్య ముదిరాజ్, బండారి శంకర్, అమరేందర్, బిక్షపతి, పుంజాల శ్రీనివాస్ గౌడ్,కొండల్ ముదిరాజ్,రామ కృష్ణ,అన్నయ్య,రఘు ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# ఆస్తి పన్ను చెల్లించలేదని.. రాజేంద్రనగర్ లో దుకాణాలు సీజ్.!







**పన్ను చెల్లించకుంటే ఆస్తులు జప్తే..**
**మొండి బకాయిదారులపై చర్యలకు రంగం సిద్ధం..**
**రెడ్ నోటీసులు అందజేస్తున్న అధికారులు..**
**సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్...**

**రాజేంద్రనగర్,మార్చి 19** ఆస్తి పన్ను చెల్లింపులకు మార్చి 31తో గడువు ముగియనుండటంతో రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు ఆస్తి పన్ను వసూలులో వేగం పెంచారు.ఈ ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో 11 రోజులే గడువు ఉండటంతో నిర్దేశిత లక్ష్యాన్ని చేరేందుకు అధికారులు దూకుడు పెంచారు.ఎంఎం పహాడిలో ఉన్న దుకాణం గత కొన్ని ఏళ్లుగా ఆస్తిపన్ను చెల్లించకుండా కాలయాపన చేస్తూ వస్తుంది.ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న 12 లక్షల ను చెల్లించాలంటూ గతంలో జీహెచ్ఎంసీ సిబ్బంది నోటీసులు జారీచేసినా..యాజమాన్యం ఏ మాత్రం స్పందించలేదు.ఏరియాల వడ్డీపై 90 శాతం రాయితీ పొందిన తర్వాత రూ.9 లక్షల రిబేటు తర్వాత రూ.12 లక్షలు చెల్లించాల్సి ఉంది.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఎంఎం పహాడిలో ఆస్తి పన్ను బకాయి ఉన్న దుకాణాన్ని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ...ఆస్తి పన్ను చెల్లించకుండా ఉండేవారిని ఉపేక్షించేది లేదని కె.రవికుమార్ హెచ్చరించారు గడువులోపు బకాయిలు చెల్లించని వారి ఆస్తులను జప్తు చేస్తామని సపష్టం చేశారు.పాత బకాయిలతో పాటు మొత్తం ఆస్తిపన్ను చెల్లించిన వారికి వన్ టైమ్ సెటిల్మెంట్లో భాగంగా వడ్డీపై 90 శాతం మాఫీ చేయనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆస్తిపన్ను బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు.

## అన్ని వర్గాలకు న్యాయం చేసేలా బడ్జెట్

### -రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి,మార్చి19(సూర్యరేఖ)** అందరికీ ఆమోద యోగ్యమైన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తాను సలహాదారుగా ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వెల్ఫేర్ శాఖలకు తగిన ప్రాధాన్యం లభించేలా ప్రయత్నం చేశానన్నారు.మైనార్టీ శాఖకు రూ.3591 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమానికి రూ.17,169 కోట్లు,బీసీ సంక్షేమానికి రూ.11405 కోట్లతో మొత్తం రూ.3,04,965 కోట్లతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసే విధంగా బడ్జెట్ రూపొందించినట్లు తెలిపారు.వ్యవసాయ అనుబంధ రంగానికి పెద్ద పీట వేస్తూ రూ.24,439 కోట్లు కేటాయించారన్నారు.స్త్రీ,శిశు సంక్షేమానికి రూ.2862 కోట్లు,వైద్య,ఆరోగ్య శాఖకు రూ.12,393 కోట్లు,విద్య రంగానికి రూ.28,108 కోట్లు,నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు.వ్యవసాయ రంగానికి నీటిని అందించడానికి నీటిపారుదల శాఖకు రూ.27,373 కోట్లు కేటాయించి రైతు పక్షపాతి ప్రభుత్వంగా ముద్ర వేసుకున్నామన్నారు. పట్టణాభివృద్ధి తో పాటు పల్లెల అభివృద్ధికి బడ్జెట్లో పెద్దపీట వేశామని,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్లో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని, వారిని కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పలు పథకాలను ప్రతిపాదించిన రేవంత్ సర్కారు,గ్రామీణ మహిళాభివృద్ధికి,ఇందిరా మహిళా శక్తి పథకం,ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి రంగాలకే బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించారన్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ హామీల అమలుకు దాదాపుగా రూ.56,084 వేల కోట్లకు పైగా నిధులు,ముఖ్యంగా రైతు భరోసా పథకానికి రూ.18 వేల కోట్లతో కలిపి ఒక్క వ్యవసాయ శాఖకే అత్యధికంగా రూ.43 వేల కోట్లకు పైగా నిధులు,సంక్షేమ శాఖలన్నింటికీ కలిపి రూ.40 వేల కోట్లు,విద్యుత్ శాఖకు రూ.21,221 వేల కోట్లు,వైద్యశాఖకు రూ.12,393 వేల కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు.

# అభివృద్ధి పనులు వేగవతంగా పూర్తి చేయాలి



**జగిత్యాల :** నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులు వేగవతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు.బుధవారం రోజున జిల్లా లోని రాయికల్ మండల బొర్నపల్లి గ్రామంలోని 20 లక్షల వ్యయంతో చేపట్టుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నెల రోజుల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.అలాగే ఇటిక్యాల గ్రామంలో 9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను అధికారులతో కలిసి పరిశీలించి. నెల రోజుల వరకు త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. అల్లిపూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి.ఏప్రిల్ మొదటి వారంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సారంగాపూర్ మండలం లచ్చక్క పేట గ్రామంలో చేపడుతున్న సిసి రోడ్ వర్క్స్ అని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.నాగునూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవాఖాన నిర్మాణ దశలో ఉన్న పనులను పరిశీలించి. 2 నెలల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్లు ఎన్ఆర్ఈజీఎస్ క్రింద చేపడుతున్న సిసి రోడ్లు వర్క్స్ అన్ని కూడా వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో, మధు సుధన్, డిఈ మిలిందు, ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు కేటాయించడంతో క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**ఆందోల్,మార్చి19(సూర్యరేఖ)** ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా రాయికోడ్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి మాజీ ఎంపీపీ మొగుళ్లప్ప రాజుగౌడ్,సుభాష్ పటేల్,చంద్రశేఖర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముదిరాజ్ కృష్ణ, మహబూబాబాద్ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మణ్,మాటూరు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాక్సుద్,నాగ్వర్ ప్రవీణ్, యూసుపూర్ మొగులయ్య,బస్ లింగప్ప,రైకోడ్ మండలం మైనారిటీ అధ్యక్షులు హపిజ్ పటేల్,జంగి మాజీ సర్పంచ్ నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. .

## రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే బడ్జెట్

**కైలాస్ శ్రీనివాసరావు**



**కామారెడ్డి,మార్చి19(సూర్య రేఖ)** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు అన్నారు.ముఖ్యంగా మహిళా సంక్షేమం,యువత,దళితులు,గిరిజనుల సంక్షేమం కోసం ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన అన్నారు.తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ను బట్టి విక్రమార్క రూపొందించడం అభినందించదగ్గ విషయమని కైలాస్ శ్రీనివాసరావు అన్నారు.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సలహాదారులు షబ్బీర్ అలీ తాను సలహాదారులుగా ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వెల్ఫేర్ శాఖలకు తగిన బడ్జెట్లో ప్రాధాన్యత లభించేలా తన వంతు ప్రయత్నం చేశారని ఆయన గుర్తు చేశారు.రూ. 3,04,965 కోట్లతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసే విధంగా తెలంగాణ బడ్జెట్ ఉందని కైలాస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## కామారెడ్డి జిల్లా క్రెడా సంఘం అధ్యక్ష పదవికి తనకు మద్దతు ఇవ్వండి లక్ష్మీ నరస గౌడ్




**కామారెడ్డి, మార్చి 19( సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా క్రెడా సంఘం అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న తనకు అందరి సహకారం కావాలని లక్ష్మీ నరస గౌడ్ కోరారు.తనను గెలిపిస్తే అందరి సహకారంతో సంవత్సరంలోపు క్రెడా సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తానని, భవనం పూర్తి అయ్యే వరకు ఆఫీసు అద్దె తన సొంత ఖర్చులతో భరిస్తానని తెలిపారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సంఘం పేరు ప్రఖ్యాతలు పెంపొందించడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన వివరించారు.ఈ సారి తనకు సంఘానికి సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు.

# మరి ఇంత బోల్డ్‌గానా.. జినాల్ జోషి ఫోటోలు వైరల్





## పార్లమెంట్‌కి వెళుతున్న రామ్ చరణ్.. నమ్మలేకపోతున్నారా!

ఏంటి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పార్లమెంట్‌కి వెళుతున్నారా, ఇది నిజమా అని మీలో ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయి కదా. రియల్ లైఫ్‌లో కాదు కాని రీల్ లైఫ్‌లో పార్లమెంట్‌లో అడుగుపెట్టబోతున్నాడట రామ్ చరణ్. త్వరలో సినిమా షూటింగ్ కోసం యూనిట్ సభ్యులు ఢిల్లీ వెళ్లనున్నట్టు తెలుస్తుంది. కథలో భాగంగా కొన్ని కీలక సన్నివేశాలను ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో చిత్రీకరించాల్సి ఉందట. అంతే కాకుండా జామా మసీదు పరిసర ప్రాంతాల్లోనూ సినిమా షూటింగ్ నిర్వహించేందుకు బుచ్చిబాబు ప్లాన్ చేయడంతో నిర్మాతలు పర్మీషన్స్ కూడా తీసుకున్నారని సమాచారం. త్వరలోనే చరణ్‌తో పాటు కీలక నటీనటులు, సాంకేతిక నిపుణుల బృందం ఢిల్లీ వెళ్లే అవకాశాలు ఉన్నాయి. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ మొన్నటి వరకు హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో, శివారు ప్రాంతంలో షూటింగ్ జరుపుకుంది. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో రామ్ చరణ్ వివిధ ఆటలు ఆడతాడని సమాచారం. సాధారణంగా స్పోర్ట్స్ డ్రామా అంటే ఒకే ఆట నేపథ్యంలో ఉంటుంది. కాని ఈ చిత్రంలో రామ్ చరణ్ పలు ఆటలు ఆడతాడట. ఆట కూలీ పాత్రలో రామ్ చరణ్ కనిపించబోతున్నారని వార్తలు వస్తుండగా, దీనిపై క్లారిటీ రావలసి ఉంది. ఇటీవలి కాలంలో ఎప్పుడూ చూడని వైవిధ్యభరిత కాన్సెప్ట్‌తో ఈ సినిమాని రూపొందించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమా టీజర్‌ని రామ్ చరణ్ బర్త్‌డే సందర్భంగా విడుదల చేయాలని భావిస్తున్నారు. అదే సమయంలో సినిమా టైటిల్‌ను రివీల్ చేసే అవకాశం కూడా కనిపిస్తుంది. ఇదే ఏడాదిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే ఉద్దేశం ఉన్నట్లు తెలుస్తోంది. మైత్రి మూవీ మేకర్స్‌తో కలిసి వెంకట సతీష్ కిలారు ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఏ ఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది.



## ఆ దర్శకుడితో నాగార్జున 100వ సినిమా?

చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్.. ఈ నలుగురిని టాలీవుడ్‌కి నాలుగు స్తంభాలు అంటారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అత్యధిక సినిమాలలో హీరోలుగా నటించింది వీరే. చిరంజీవి ఇప్పటికే 156 చిత్రాలకు పైగా నటించగా.. బాలకృష్ణ కూడా సెంచరీ పూర్తి చేశాడు. ఇక ఇప్పుడు నాగార్జున(%చీఘ్రుఘతీయబఅఖ%) తన 100వ సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే హీరోగా 99 చిత్రాల్లో నటించిన నాగ్.. తన సెంచరీ మూవీ కోసం ఆచి తూచి వ్యవహరిస్తున్నాడు. నాగ్ సోలో హీరోగా నటించిన చివరి చిత్రం 'నా సామి రంగ'. ఇది గతేడాది సంక్రాంతికి ఈ సినిమా రిలీజైంది. ఆ తర్వాత సోలో సినిమా ఇంత వరకూ ప్రకటించలేదు. ఇప్పుడు తన బెంచ్ మార్క్ సినిమా కోసం అదిరిపోయే ప్లాన్ వేస్తున్నట్లు టాక్ నడుస్తోంది. కింగ్ నాగ్ నటించబోయే 100వ సినిమాని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మార్చేందుకు స్కెచ్ వేస్తున్నట్లు ఓ న్యూస్ చక్కర్లు కొడుతోంది ప్రస్తుతం నాగార్జున 'కుబేర', 'కూలీ' చిత్రాలతో బిజీగా ఉన్నాడు. ఇవి పూర్తయిన తర్వాత 100వ సినిమా ప్రాజెక్ట్ పట్టాలెక్కే అవకాశం ఉంది. తాజా వార్తల ప్రకారం, ఈ చిత్రానికి తమిళ దర్శకుడు కార్తీక్ దర్శకత్వం వహించనున్నారని సమాచారం. కార్తీక్ గతంలో తమిళంలో 'నితం ఓరువానం" చిత్రానికి దర్శకత్వం వహించారు.ఈ సినిమా తెలుగులో 'ఆకాశం' పేరుతో డబ్ అయ్యింది. ఇక్కడ ఆశించిన స్థాయిలో ఆ చిత్రం ఆడలేదు కానీ దర్శకుడు కథను తెరపై చూపించిన విధానం నాగ్‌కి బాగా నచ్చిందట. వెంటనే అతన్ని పిలిపించి..వందో చిత్రం బాధ్యతలు అప్పజెప్పాడట. తన 100వ విజువల్ వండర్‌గా, ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండాలని నాగ్ కోరుకుంటున్నట్లు గతంలో ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. నిన్న మొన్నటి వరకు నాగార్జున వందో చిత్రానికి పూరి జగన్నాథ్, బెజవాడ ప్రసన్న కుమార్, తమిళ్ డైరెక్టర్ మోహన్ రాజా, నవీన్ పేర్లు గట్టిగా వినిపించాయి.. అయితే, తాజా సమాచారం ప్రకారం కార్తీక్‌తోనే ఈ ప్రాజెక్ట్ ఖరారైనట్లు కనిపిస్తోంది. షూటింగ్ ఈ ఏడాది చివరలో లేదా 2026 ప్రారంభంలో మొదలయ్యే అవకాశం ఉంది. నాగ్ అభిమానులకు ఆకట్టుకునేలా ఓ సూపర్ స్టోరీని రెడీ చేశాడట కార్తీక్. రూ. 100 కోట్ల భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా రేంజ్ లో నాగ్ సెంచరీ మూవీని తెరకెక్కించేందుకు రెడీ అవుతున్నారట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.



## మోహన్ బాబు బర్త్ డే స్పెషల్.. మహదేవ శాస్త్రి గ్లింప్స్ చూశారా?

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిస్తోన్న చిత్రం కన్నప్ప. ఈ మూవీని ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా భారీ బడ్జెట్‌తో అవా ఎంటర్‌టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్ బాబు నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రంలోని పలువురు అగ్రతారల ఫస్ట్ లుక్ పోస్టర్లను ఆడియన్స్‌కు పరిచయం చేశారు. ఈ మూవీలో మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, ప్రభాస్, బ్రహ్మానందం, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రంలో మోహన్ బాబు మహదేవ శాస్త్రి పాత్రలో అభిమానులను అలరించనున్నారు. ఇవాళ ఆయన పుట్టిన రోజు కావడంతో ప్రత్యేక గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. మహదేవ శాస్త్రి పాత్రను పరిచయం చేసే సాంగ్‌ను గ్లింప్స్ రూపంలో రిలీజ్ చేశారు. ఈ పాటను ఓకేసారి ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఆడియన్స్‌కు పరిచయం చేశారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,